దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666

సంపుటి : 23 | సంచిక : 266 | ది. 29-12-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## ఇకపై 108, 104 సేవలకు సింగిల్ సర్వీస్ ప్రొవైడర్

- 190 కొత్త 108 వాహనాల కొనుగోలుకు నిర్ణయం
- 108 అంబులెన్స్ సిబ్బంది, డ్రైవర్లకు అదనంగా ఇకపై రూ.4వేలు
- అందుబాటులోకి కొత్తగా 58 మహాప్రస్థానం వాహనాలు
- నాణ్యమైన వైద్యం కోసం ఇన్సూరెన్స్ పద్ధతిలో ఎన్టీఆర్ వైద్యసేవ కార్యక్రమం
- ప్రతి మండలంలో జన ఔషధి స్టోర్స్ ఏర్పాటు
- ప్రివెంటివ్ హెల్త్ కేర్ కు ప్రాధాన్యం ఇచ్చేలా వైద్య శాఖ ప్రణాళికలు



**అమరావతి,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వైద్య ఆరోగ్య శాఖను మళ్లీ గాడిన పెట్టి....పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా పలు కీలక ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. ఉండవల్లిలోని తన నివాసంలో వైద్య ఆరోగ్య శాఖపై శనివారం సీఎం సమీక్ష చేశారు. వైద్య శాఖలో పేరుకుపోయిన సమస్యలు, తీసుకురానున్న సంస్కరణలపై చర్చించారు. ప్రివెంటివ్ హెల్త్ కేర్‌పై వైద్య ఆరోగ్య శాఖ దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. 104 సర్వీసుల ద్వారా రక్త పరీక్షలు సహా పలు టెస్టులు చేసి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునే విధానాన్ని పైలెట్‌గా ప్రారంభించాలని సీఎం నిర్ణయించారు. ప్రజల హెల్త్ రిపోర్టులు రూపొందించడం, ప్రభుత్వ పరంగా ఆరోగ్య పరీక్షలు చేసి హెల్త్ కార్డ్ ఇచ్చే విధానాలను అమలు చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని సీఎం అన్నారు. సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ ఆసుపత్రికి వచ్చే అవసరం లేకుండా...సాంకేతికత ద్వారా వైద్య సాయం పొందే పరిస్థితి తీసుకురావాలని సీఎం అన్నారు. వైద్యంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవను సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు రచించాలని సీఎం సూచించారు.

**కొత్త అంబులెన్స్‌ల కొనుగోలుకు నిర్ణయం..** ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం, 108, 104 సేవలు, ఎన్టీఆర్ వైద్య సేవను బీమా విధానంలో తీసుకువచ్చి నాణ్యమైన వైద్యసేవలు అందించే విషయంపైనా అధికారులతో సీఎం చర్చించారు. నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 108, 104 సర్వీసులకు విడివిడిగా ఆపరేటర్లు ఉండేవారు. 2020 తరువాత కాల్ సెంటర్‌తో కలిపి ముగ్గురు ఆపరేటర్ల ద్వారా సేవలు అందించారు. ప్రభుత్వం నేడు మళ్లీ కొత్తగా టెండర్లకు వెళ్లనున్న నేపథ్యంలో సింగిల్ ఆపరేటర్ ద్వారా మూడు సేవలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న 108 సర్వీసులు అందిస్తున్న 190 అంబులెన్స్‌లు ఫిట్‌నెస్ కోల్పోయాయి. 2016లో కొనుగోలు చేసిన వీటిని మార్చాల్సి ఉంది. ఇందులో 54 వాహనాలు 5 లక్షల కి.మీ కంటే ఎక్కువ తిరిగి ఉండగా.....65 వాహనాలు 4 లక్షల కి.మీపైగా తిరిగాయి. 71 వాహనాలు 2.5 నుంచి 4 లక్షల కి.మీ తిరిగాయి. వీటిని అన్నింటినీ పూర్తిగా మార్చి కొత్తవాహనాలు కొనుగోలు చేయాలనే ప్రతిపాదనకు సీఎం అంగీకారం తెలిపారు. వీటి కోసం రూ.60 కోట్లు ఖర్చుఅవుతుంది. 104 సర్వీసుల్లో గతంలో ల్యాబ్ టెక్నిషియన్ ఉండేవారు. మైక్రోస్కోప్, స్క్రీనింగ్ పరీక్షలు చేసేవాళ్లు. రాపిడ్ డయాగ్నోస్టిక్ కిట్స్ అందుబాటులో ఉండేవి. గత ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసింది. గ్రామాల్లో వైద్య సేవలు అందించడంలో కీలకమైన 104 అంబులెన్స్‌లను బలోపేతం చేసేందుకు ల్యాబ్ టెక్నిషియన్ ఏర్పాటు చేయడంతో పాటు పలు రకాల టెస్టులు చేసే సౌలభ్యాన్ని మళ్లీ తీసుకురానున్నారు.

**108 సిబ్బందికి అదనంగా రూ.4 వేలు..** 108 సర్వీసులో సిబ్బంది, డ్రైవర్ 12 గంటల పాటు డ్యూటీలో ఉంటారని...వీరికి జీతంతో కలిపి అదనంగా రూ.4 వేలు చెల్లించేవారు. అయితే గత ప్రభుత్వం రూ.2 వేలు మాత్రమే ఇచ్చింది. దీన్ని తిరిగి పెంచి....గతంలో ఇచ్చినట్లు ఇకపై జీతానికి అదనంగా రూ.4 వేలు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఆసుపత్రుల్లో చనిపోయిన వారి మృతదేహాలు తరలించేందుకు మహాప్రస్థానం వాహనాలను ఏర్పాటు చేసింది. అయితే ప్రస్తుతం వాటి సంఖ్య పెంచాల్సి ఉందని అధికారులు తెలపగా సీఎం దానికి కూడా అంగీకరించారు. ఇందులో భాగంగా 58 మహాప్రస్థానం వాహనాలను సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా అందుబాటులోకి తేనున్నారు. దీనికి యేడాదికి రూ.9.45 కోట్లు అదనంగా ఖర్చు అవనుంది. ఆసుపత్రుల వద్ద అంబులెన్స్ మాఫియా వంటి ముఠాల ఆగడాలు సాగడానికి వీల్లేదని సీఎం అధికారులకు స్పష్టంచేశారు. ఆత్మీయులను కోల్పోయి బాధల్లో ఉన్న ప్రజలను పీల్చుకుతినే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనిసిఎం సూచించారు.

**ఆరోగ్య బీమాతో నాణ్యమైన వైద్య సేవలు..** ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు చెందిన 4.30 కోట్లమందికి ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి. ఎన్టీఆర్ వైద్య సేవలో 3,257 రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల మేర హెల్త్ కవరేజ్ ఉంటుంది. ట్రస్ట్ పద్ధతిలో ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం నిర్వహిస్తుండగా....ఈ కార్యక్రమాన్ని బీమా విధానంలో తీసుకొచ్చే అంశంపై చర్చించారు.

## పలువురు ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి క్లాస్



**అమరావతి,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** ఈ లిస్టు చేతిలో పెట్టుకున్న సీఎం ఒక్కొక్కరిని పిలిచి క్లాసు పీకుతున్నట్లు చెబుతున్నారు. ప్రజలిచ్చిన అధికారం సద్వినియోగం చేసుకోండి. అవినీతి ఆరోపణలకు దూరంగా ఉండండి. క్రమశిక్షణతో నడుచుకోండి. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఆదరాభిమానాలు పొందండి. అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే హితోక్తులు చెబుతున్నా, కొంత మంది ఎమ్మెల్యేలు తమ తీరు మార్చుకోవడం లేదనే టాక్ వినిపిస్తోంది. యథావిధిగా తమ పనులు కొనసాగిస్తున్నారనే విమర్శలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. కోట్లు ఖర్చు పెట్టి గెలిచాం. ఇప్పుడు ఖాళీగా ఉండమంటే ఎలా.. పెట్టిన డబ్బు తిరిగి తెచ్చుకోవాలి కదా? అని కొంతమంది ఎమ్మెల్యేలు దందాలకు తెరలేపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో మరికొందరు తమ వ్యాపారాల్లో తీరిక లేకుండా గడుపుతూ ప్రజలకు దూరమవుతున్నారు. ఇలా ప్రజా సేవను సెకండ్ ప్రయార్టీగా భావిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా ప్రవర్తిస్తున్న ఎమ్మెల్యేల లిస్టు సీఎం చంద్రబాబుకు చేరిందట. ఈ లిస్టు చేతిలో పెట్టుకున్న సీఎం ఒక్కొక్కరిని పిలిచి క్లాసు పీకుతున్నట్లు చెబుతున్నారు. అధికారంలోకి వచ్చిన నుంచి ప్రజాప్రతినిధులుగా ఎలా నడుచుకోవాలో చెబుతూ ఎమ్మెల్యేలను నిరంతరం అప్రమత్తం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు తన పంథా మార్చారు. ఇన్నాళ్లు జాగ్రత్తలు చెప్పిన సీఎం.. ఇకపై జాగ్రత్తలు చెప్పడాలు ఉండవని ఎమ్మెల్యేలకు తెగేసి చెబుతున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలను పిలిపించడమో, పార్టీలో సీనియర్ నేతల ద్వారా వార్నింగులు ఇవ్వడమే చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ఎమ్మెల్యేల్లో ఎవరెవరు? ఎలా పనిచేస్తున్నారో అన్న విషయమై టీడీపీ కార్యకర్తల ద్వారా సీఎం సమాచారం తెప్పించుకుంటున్నారు. పార్టీలో ఇంటిలిజెన్స్ వింగ్ ఒకటి ఏర్పాటు చేసి, ఏ ఎమ్మెల్యే ఎలా నడుచుకుంటున్నది? ప్రజల్లో వారి పట్ల ఎలాంటి అభిప్రాయం ఏర్పడుతుంది అన్న విషయాలపై ఓ నివేదిక సిద్ధం చేశారట. దాదాపు 30 మంది ఎమ్మెల్యేలపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు ఆ నివేదిక ద్వారా సీఎంకు తెలియజేసినట్లు సమాచారం. అటు శ్రీకాకుళం నుంచి ఇటు అనంతపురం వరకు ఎమ్మెల్యేల్లో ఎవరెవరు ఏం చేస్తున్నారనే విషయమై ముఖ్యమంత్రికి సమగ్ర నివేదిక అందిందని సమాచారం. దీని ప్రకారం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఇతర నేతలను కలుపుకుని వెళ్లడంలో విఫలమవుతున్నారని చెబుతున్నారు. ఈ జిల్లాలో ఐదుగురు నేతలు తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. వీరిలో జనసేన, బీజేపీ తరపున ఇద్దరు గెలవగా, ఈ ఇద్దరిలో ఒకరిపై కూటమి పార్టీల నేతల నుంచి వ్యతిరేకత ఎక్కువగా ఉందని, ఆయన ఎవరినీ కలుపుకుని వెళ్లడం లేదని ఆరోపణలు వినిపి స్తున్నాయి. అదేవిధంగా పార్వతీపురం మన్యం జిల్లాలో కూడా ఓ ఎమ్మె ల్యే, అదేనియోజకవర్గానికి చెందిన సీనియర్ నేతకు అస్సలు పొసగడం లేదు. మెజార్టీ పార్టీ నేతలు కూడా ఆ ఎమ్మెల్యే తీరును తప్పుబడుతున్నారని సీఎం చంద్రబాబుకు రిపోర్టు వెళ్లింది. అదేవిధంగా గోదావరి జిల్లాల్లో కూడా కొంతమంది ఎమ్మెల్యేలపై అప్పుడే అసంతృప్తి పెరిగిపోతోందని ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లాయంటున్నారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలో విజయవాడ నగరానికి చెందిన ఓ ఎమ్మెల్యే గెలిచిన తర్వాత అసలు నియోజకవర్గంలో ముఖమే చూపలేదని అంటున్నారు. తనది ఎమ్మెల్యే స్థాయి కాదని భావిస్తున్న ఆ నేత నియోజకవర్గాన్ని ఏ మాత్రం పట్టించుకోలేదని ఫిర్యాదులు ఉన్నాయి. అదేవిధంగా తిరువూరు ఎమ్మెల్యేపై కార్యకర్తలు, నేతలు బాహాటంగానే మండిపడుతున్నారు. అదే విధంగా గుంటూరు నగరానికి చెందిన ఓ ఎమ్మెల్యే, బాపట్ల జిల్లాలోని కీలక నియోజకవర్గానికి చెందిన ఓ బీసీ ఎమ్మెల్యేపైనా చంద్రబాబు అసంతృప్తితో ఉన్నారని చెబుతున్నారు.

## పీజేఆర్ అంటే పేరు కాదు బ్రాండ్...

- ప్రజల గుండెల్లో ఆయన ఎప్పటికీ చిరంజీవే
- చివరి శ్వాస వరకు పేదలు, కార్మికుల కోసమే పరితపించారు..
- ప్రభుత్వం తరపున నివాళులు అర్పించిన మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** పీజేఆర్(పి.జనార్ధన్ రెడ్డి ) అంటే పేరు కాదు.. ఒక బ్రాండ్ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారు పేర్కొన్నారు. శనివారం పీజేఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్ కూడలి లోని ఆయన విగ్రహానికి ప్రభుత్వం తరపున రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పూల మాల వేసి.. నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేదలు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పీజేఆర్ చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. 'కొంత మంది రాజకీయ నాయకులే ప్రజల గుండెల్లో చిరంజీవిగా ఉంటారు. ఆ జాబితాలో పీజేఆర్ ముందు వరుసలో ఉంటారు. పేదలు, కార్మికుల పక్షపాతిగా చివరి శ్వాస వరకు వారి కోసమే తపించారు' అని కొనియాడారు. చివరి వరకు వరకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమే శ్వాసగా బతికారు. సీఎల్పీ నాయకుడిగా రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఉమ్మడి రాష్ట్రం లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తారు. నా ప్రాంతం... నా ప్రజలే ముఖ్యం అంటూ సొంత పార్టీ సీఎం పైనే ధిక్కార స్వరం వినిపించారు. ఎంతో మందికి రాజకీయాల్లో ఓనమాలు నేర్పించి, పెద్ద పెద్ద నాయకులుగా తయారు చేశారు' అని గుర్తు చేసుకున్నారు. పీజేఆర్ స్ఫూర్తితోనే 'ప్రజా ప్రభుత్వం' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని పేదలు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమం లో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, పీజేఆర్ కుమార్తె విజయా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ బాబు పై దాడి...

## రాష్ట్ర యంత్రాంగంపై జరిగిన దాడిగా భావిస్తాం

- అహంకారం, ఆధిపత్య ధోరణితో అధికారులపై వైసీపీ నాయకులు దాడులు చేస్తున్నారు
- 11 సీట్లకు పరిమితం చేసినా ఆ పార్టీ నాయకులకు బుద్ధి రాలేదు
- అధికారుల ఆత్మస్థైర్యం దెబ్బ తీసేలా ప్రవర్తిస్తే కఠినంగా ఉంటాం
- రాయలసీమ యువతలో ఎలాంటి దాష్టికాలను అయినా ఎదిరించే ధైర్యం రావాలి
- జవహర్ బాబు కుటుంబానికి అండగా ఉంటాం
- వైసీపీ నాయకుడు సుదర్శన్ రెడ్డి దాడిలో గాయపడి కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవోను పరామర్శించి, మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





**కడప/గాలివీడు,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** 'అహంకారం నడి నెత్తికి ఎక్కిన వైసీపీ నాయకులు అధికారులపై దాడులు చేస్తున్నారు. వీళ్లను ప్రశ్నిస్తే ఎవరైనా ఒకటే.. వీరి ఆధిపత్యం ఒప్పుకోకపోతే ఎవరి మీదనైనా దాడులకు దిగే స్వభావం చూపిస్తార'ని ఉప ముఖ్యమంత్రి , రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. తమను ప్రశ్నించే వాళ్లను, ఎదురు చెప్పే వాళ్లను వైసీపీ నాయకులు దాడి చేసి భయపెట్టడం నైజంగా మార్చుకున్నారని చెప్పారు. ఇలాంటి వారి అహంకారం దించుతాం.. తోలు తీసి కింద కూర్చోబెడతామని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లా గాలివీడు మండల ఎంపీడీవో పై వైసీపీ నాయకుడు సుదర్శన్ రెడ్డి చేసిన దాడి అధికార యంత్రాంగం మొత్తం మీద చేసిన దాడిగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం అధికారిక విధుల్లో ఉన్న గాలివీడు మండలం ఎంపీడీవో జవహర్ బాబు పై వైసీపీ నాయకుడు సుదర్శన్ రెడ్డి సుమారు 20 మంది అనుచరులతో వచ్చి కార్యాలయంలోనే దాడికి పాల్పడ్డారు. తీవ్ర గాయాలు పాలైన జవహర్ బాబుని కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించిన నేపథ్యంలో విషయం తెలిసిన వెంటనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. జవహర్ బాబును కలిసి పరామర్శించేందుకు కడప రిమ్స్ ఆసుపత్రికి శనివారం మధ్యాహ్నం వచ్చారు. చికిత్స పొందుతున్న జవహర్ బాబు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. శ్రీ జవహర్ బాబు గారికి పలు ఆరోగ్య సమస్యలు ఉన్న దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలని, మెరుగైన సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఆస్పత్రిలోనే ఉన్న జవహర్ బాబు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. అనంతరం ఆసుపత్రి బయట మీడియాతో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "విధుల్లో ఉన్న ఎంపీడీవో జవహర్ బాబుపై దాడికి పాల్పడిన వ్యక్తి చట్టం గురించి తెలిసిన వ్యక్తి. గతంలో ఏపీ స్టేట్ లా ప్రాసిక్యూషన్ ఆఫీసర్ గా ఉన్నారు. చట్టాలు గురించి తెలిసిన వ్యక్తి. అలాంటి వ్యక్తి కూడా మండలానికి కలెక్టర్ వంటి అధికారి అయిన ఎంపీడీవోపై భౌతిక దాడికి పాల్పడడం అనాగరికం.. హేయం. సదరు వైసీపీ నాయకుడి అమ్మగారు ఎంపీపీగా పని చేస్తున్నారు. ఆమె ప్రజాప్రతినిధి అయితే ఆమె కార్యాలయ తాళాలు ఆమెకే ఇవ్వాలి. ఆ కార్యాలయ తాళాలు ఇవ్వను అని నిబంధనలు గురించి చెబితే ఎంపీడీఓ జవహర్ బాబుపై తీవ్రంగా దాడి చేయడం అప్రజాస్వామికం.

**ఈ దాడి చిన్న విషయం కాదు..** రాష్ట్రంలో 640 పైచిలుకు మండలాలు ఉన్నాయి. ప్రతి మండలానికి ఎంపీడీఓ అంటే అభివృద్ధికి బాధ్యత వహించే వ్యక్తి. అలాంటి ఎంపీడీఓపై అహంకారంతో ఇష్టం వచ్చినట్లు దాడి చేయడం ఏమిటి? ఇది ఒక్కరి మీద జరిగిన దాడిగా మేము భావించడం లేదు. రాష్ట్ర యంత్రాంగం మీద జరిగిన దాడిగా భావిస్తున్నాం. ఎంతటి వారు ఉన్న సరే చట్టం ముందుపెడతాం. చట్టం తెలిసిన వారైనా ఈ విషయంలో ప్రజలకు అధికార యంత్రాంగానికి జవాబు చెప్పి తీరాల్సిందే. ప్రజల కోసం పనిచేస్తున్న అధికారులపై భౌతిక దాడులకు పాల్పడితే వారి ఆత్మస్థైర్యం పూర్తిగా దెబ్బ తింటుంది. భవిష్యత్తులో కూడా బలంగా పని చేయలేరు. అధికార యంత్రాంగాన్ని భయపెట్టాలని భావిస్తే మేం చూస్తూ ఊరుకోం.

**11 సీట్లు ఇచ్చినా బుద్ధి రాలేదు..** వైసీపీ నాయకులను ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన వారి అహంకారం తగ్గలేదు. అహంకారంతో కొట్టుకొని ఈ పరిస్థితికి వచ్చారు. ప్రస్తుతం ఎంపీడీవో జవహర్ బాబు పై దాడి చేసిన జల్లా సుదర్శన్ రెడ్డి అనే వ్యక్తికి దాడులు చేయడం కొత్త కాదు. గతంలో కూడా ఎంపీడీవో గా పనిచేసిన ప్రతాప్ అనే అధికారిపైనా ఇదే జల్లా సుదర్శన్ రెడ్డి దాడి చేశారు శేఖర్ నాయక్, శ్రీనివాసులు రెడ్డి అనే అధికారులు మీదా దాడి చేశారు.

## డిజిటల్ అరెస్ట్ అనేదే లేదు.. అలాంటి వాటిని ఎవరూ నమ్మవద్దు:

**ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు**



**మంగళగిరి,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తున్న మాట... డిజిటల్ అరెస్ట్. డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు పలువురు వ్యక్తులను బెదిరించి కోట్లు కొల్లగొడుతున్న ఘటనలు ఎక్కువవుతున్నాయి. ఈ పరిణామాలపై ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పందించారు. చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనేదే లేదని, అలాంటి బెదిరింపులను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేశారు. గత కొంతకాలంగా సైబర్ నేరాల సంఖ్య విపరీతంగా పెరుగుతోందని అన్నారు. ఈ ఏడాది సైబర్ క్రైమ్ కు సంబంధించి 916 కేసులు నమోదు చేశామని డీజీపీ వెల్లడించారు. 2024లో సైబర్ నేరాల ద్వారా మోసగాళ్లు రూ.1,229 కోట్లు తస్కరించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతకర పోస్టులు పెట్టడంపై ఇప్పటిదాకా 572 కేసులు నమోదు చేశామని, ఆయా కేసుల్లో నిందితులపై రౌడీ షీట్ తరహాలో సైబర్ షీట్ తెరుస్తామని చెప్పారు. మార్చి 31 నాటికి కమాండ్ కంట్రోల్ కార్యాలయంతో 1 లక్ష సీసీ కెమెరాలను అనుసంధానం చేస్తామని చెప్పారు. ఇప్పటికే 25 వేల సీసీ కెమెరాలను వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన 'ఈగల్' వ్యవస్థ గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ప్రజల్లోకి బలంగా వెళుతోందని అన్నారు. గంజాయి

## కేబినెట్ ర్యాంక్ హోదాతో బొత్స మారిపోయారా ?



**విశాఖపట్నం, డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** వైసీపీలో ఆయన ఒకే ఒక్కరుగా ఉన్నారు. ఆయనకు మాత్రమే కేబినెట్ హోదాతో కూడిన పదవి ఉంది. వైసీపీలో ఆయన ఒకే ఒక్కరుగా ఉన్నారు. ఆయనకు మాత్రమే కేబినెట్ హోదాతో కూడిన పదవి ఉంది. అధినేత జగన్ సైతం సాధారణ ఎమ్మెల్యేగానే ఉన్నారు. వైసీపీలో అయిదేళ్ల పాటు మంత్రిగా కేబినెట్ హోదాను అనుభవించిన బొత్స 2024 ఎన్నికల్లో ఓటమి పాలు కాగానే వెంటేనే ఎమ్మెల్సీగా నెగ్గి లక్కీ చాన్స్ కొట్టేశారు. ఆ విధంగా ఆయనకు శాసనమండలిలో లీడర్ ఆఫ్ అపొజిషన్ హోదా కూడా దక్కింది. అదే హోదా కోసం వైసీపీ అసెంబ్లీలో పోరాడినా ఫలితం లేకపోయింది. రూల్స్ అనుమతించవని అంటున్నారు. దాంతో జగన్ తో పాటుగా వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లడం లేదు. ఇక వైసీపీలో పెద్ద దిక్కుగా బొత్స మాత్రమే కనిపిస్తున్నారు. ఆయనకు అధికారికంగా ప్రోటోకాల్ కూడా ఇస్తున్నారు. ఇలా తనకు తగిన హోదా దక్కడంతో బొత్స కూడా తన వ్యవహార శైలిని పూర్తిగా మార్చేశారు అని అంటున్నారు. ఆయన కాపీ టూ చంద్రబాబు కాపీ టూ గవర్నమెంట్ అంటూ లెటర్ల మీద లెటర్లు రాస్తున్నారు. ఆయనలో కనిపిస్తున్న కొత్త పోకడ ఇదే అని అంటున్నారు. ఆయన ఏ ప్రజా సమస్యను అయినా మీడియా మీటింగు కంటే ముందే ప్రభుత్వానికి లేఖలు రాయడం అలవాటుగా చేస్తున్నరు. ఆ లేఖల దిగువన ఎటూ లీడర్ ఆఫ్ అపొజిషన్ అన్న రాజముద్ర ఉంటుంది. దాంతో తాను రాసే లేఖలకు తగిన విలువ ఉంటుందని బొత్స భావిస్తున్నారు. ఆయన రాసిన లేఖలకు కూడా ప్రభుత్వం నుంచి జవాబు వస్తోందిట. ఆయన తరచూ లేఖలు రాస్తూ ప్రభుత్వాన్ని ఆ విధంగా నిలదీస్తున్నారు. ప్రభుత్వాన్ని కొన్ని సార్లు ఇరుకున పెట్టే విధంగానూ బొత్స లేఖలు ఉంటున్నాయి. ఉదాహరణకు చూస్తే కనుక విశాఖలో చోటు చేసుకున్న భూ కుంభకోణం మీద బొత్స లేఖ రాశారు. టీడీపీ 2014 నుంచి 2019 దాకా అధికారంలో ఉన్నపుడు పెద్ద ఎత్తున భూ కుంభకోణాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. వాటి మీద వైసీపీతో పాటు వామపక్షాలు కూడా ఆందోళనలు నిర్వహించాయి. దాంతో చంద్రబాబు ప్రభుత్వం సిట్ ని ఒక దానిని ఏర్పాటు చేసింది. ఇక ఆ సిట్ నివేదికను బహిర్గతం చేయమని బొత్స లేటెస్ట్ గా ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆనాడు విశాఖలో జరిగిన భూ కుంభకోణాల మీద అప్పటి మంత్రులుగా ఉన్న గంటా శ్రీనివాసరావు, అయ్యన్నపాత్రుడు మధ్యలో కూడా రాజకీయ దుమారం పరోక్ష విమర్శలతో కాక పుట్టించేలా అంతా సాగింది. ఇపుడు ఆ భూ కుంభకోణం మీద చంద్రబాబు ప్రభుత్వం నుంచి సిట్ నివేదికను బొత్స కోరడం ద్వారా ఒక విధంగా ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్నారు అని అంటున్నారు. ఏళ్ళకు ఏళ్ళు గడుస్తున్నా సిట్ నివేదిక బయటకు రాకపోవడమేంటి అని బొత్స తన లేఖలో ప్రశ్నించారు. ఈ సిట్ నివేదికలో పేర్కొన్న వారిలో టీడీపీ ముఖ్యులు ఉంటే వారికి నాటి ప్రభుత్వం నుంచి ఉపశమనం కలిగితే దానిని రాజకీయ ఆయుధంగా మార్చుకోవాలన్న పక్కా వ్యూహంతోనే బొత్స ఈ విధంగా చేస్తున్నారు అని అంటున్నారు. అంతే కాదు ఈ రోజున వైసీపీ అయిదేళ్ల పాలనలో భూ ఆక్రమణలు జరిగాయని ఆరోపిస్తున్న టీడీపీకి ఇది సరైన జవాబు అవుతుందని కూడా లెక్క వేసుకుని మరీ పక్కాగా ఆయన తన లేఖల పథకాన్ని అమలు చేస్తున్నారు అని అంటున్నారు. లీడర్ ఆఫ్ అపొజిషన్ అయ్యాక బొత్స ఇప్పటికే విశాఖ డ్రగ్ కంటైనర్ మీద ఏమి జరిగిందో చెప్పాలని లేఖ సంధించారు. అది ఇటీవలే ఒక కొలిక్కి వచ్చింది. సీబీఐ కూడా అసలు విషయం చెప్పింది. ఇక విజయనగరం భూముల విషయం మీద బొత్స మరో లేఖ సంధించారు. విద్యుత్ ఛార్జీల మీద కూడా ఆయన లేఖాస్త్రం వదిలారు. ఇలా ప్రభుత్వాన్ని ఆయన తనకు దక్కిన హోదాతో ఇరుకున పెట్టేందుకు వాడుకుంటున్నారని తద్వారా తన మీద పార్టీ మీద వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ఈ కొత్త ఎత్తుగడను ఎంచుకున్నారని అంటున్నారు. మొత్తానికి బొత్స ఏపీలో లేఖలతో కూటమి సర్కార్ మీద రాజకీయ సమరం సాగిస్తున్నారు అని చెప్పాల్సి ఉంది.

# సాటివారిని ప్రేమించడమే క్రీస్తు తత్వం

● మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం




**రామచంద్రపురం,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే యేసు క్రీస్తు సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గం, రామచంద్రపురం పట్టణంలోని సిఎల్ సిఎం ప్రాంగణంలో పెయింటర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో ముఖ్యఅతిథిగా మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం హాజరై మాట్లాడారు. క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగని, యేసు క్రీస్తు దీవెనలు రామచంద్రపురం నియోజవర్గ ప్రజలు అందరిపై ఉండాలని సత్యం కోరారు. ప్రేమ,దయాగుణం, తగ్గించుకునే తత్వం అలవర్చుకుని ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి,అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వాసంశెట్టి సత్యంను క్రైస్తవ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రైస్తవ పెద్దలు,అధిక సంఖ్యలో ఒక క్రైస్తవులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయానికి మంచినీటి సరఫరా ట్యాంకర్ బహుకరణ



**పెడన,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** మున్సిపల్ ఛైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ విజ్ఞప్తి మేరకు సుమారు 2.50 లక్షల విలువ గల వాటర్ ట్యాంక్ ను పిచ్చుక కోటేశ్వరరావు హేమాక్షి ఝాన్సీ కాలంకారి పెడన వారు స్థానిక మున్సిపల్ కార్యాలయానికి బహుకరించడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఛైర్ పర్సన్ నాగ కుమారి ప్రసాద్ కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుంటముక్కలలో రెవిన్యూ సదస్సు

● వివిధ భూ సమస్యలపై 12 అర్జీలు స్వీకరణ




**జి.కొండూరు,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** మండలంలోని కుంటముక్కల గ్రామ సచివాలయం ఆవరణలో శనివారం రెవెన్యూ సదస్సు జరిగింది.వివిధ భూ సమస్యలకు సంబంధించి 12 మంది రైతుల నుంచి రెవెన్యూ అధికారులు అర్జీలు స్వీకరించారు. రైతు సదస్సుకు హాజరైన స్థానిక నాయకులు లంక రామకృష్ణ వరప్రసాద్, సుఖవాసి శ్రీహరి తదితరులు మాట్లాడుతూ ఎప్పట్నుంచో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు పెట్టి రైతులకు చక్కని అవకాశం కల్పించిందన్నారు.ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగూరి కుమారి, ఎంపీటీసీ జయలక్ష్మి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి.గోపి, గ్రామ రెవెన్యూ అధికారి,రైతులు పాల్గొన్నారు.

# రామచంద్ర రాజు కమిషన్ రిపోర్టు ఆధారంగా వర్గీకరణ జరగాలి...దండు వీరయ్య మాదిగ



**పెడన,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** ఎస్సీ వర్గీకరణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ని ఉమ్మడి కృష్ణాజిల్లా మచిలీపట్నం జిల్లా పరిషత్ కళ్యాణ మండపం లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఏపీఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ ఆధ్వర్యంలో కలిసి జిల్లా యూనిట్ వద్దు..రాష్ట్ర యూనిట్ గానే రామచంద్ర రాజు కమిషన్ రిపోర్టు ఆధారంగా వర్గీకరణ జరగాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు దండు వీరయ్య మాదిగ. కమిషన్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ మాదిగ కేజేవీ విక్టర్ పాల్ మాదిగ . సైమన్. గంధం సైమన్ బాబు మాదిగ. అత్తింటి సాల్మన్ రాజ్ మాదిగ. అద్దంకి మాణిక్యాలరావు మాదిగ. కొడాలి బాలు మాదిగ.కొమ్మిని కవిత మాదిగ ఇంటూరి గజేంద్ర మాదిగ తాళ్లూరి ప్రశాంతి మాదిగ ఏసు పోగు సామెల్ మాదిగ వేసుకోగు సుందరయ్య మాదిగ కటికల నాగ జయ వరప్రసాద్ మాదిగ. బచ్చలకూరి కిరణ్ మాదిగ. కటికల నవీన్ మాదిగ.తదితరులు పాల్గొన్నారు...

# అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని 30 న వామపక్షాల ఆందోళనలు..

● జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో ధర్నాలు జయప్రదానికి పిలుపు..



**కాకినాడ, డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేడ్కర్ పట్ల అనుచితంగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 30 న వామపక్షాల దేశవ్యాప్త నిరసనలో భాగంగా కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపు ఇచ్చారు. శనివారం ఉదయం కాకినాడ సుందరయ్య భవన్ లో సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ నాయకులు ఎం.దుర్గా ప్రసాద్ అధ్యకతన జిల్లా వామపక్షాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె. బోడకొండ, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజుబాబు తదితరులు మాట్లాడుతూ పార్లమెంటు లో అంబేడ్కర్ పట్ల అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అంబేడ్కర్ అభిమానులను, ప్రజాస్వామిక వాదులను అవమానపరిచే విధంగా అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలతో రాజ్యాంగం పట్ల బిజెపి వైఖరి ఏమిటో దేశప్రజలకు మరోసారి అర్థమైందన్నారు. ప్రధానమంత్రి మోడి కూడా అమిత్ షా ను వెనకేసుకు రావడం శోచనీయమన్నారు. అమిత్ షా దేశప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. పార్లమెంట్ అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. 30 వ తేదీ జిల్లా కేంద్రం, డివిజన్ కేంద్రాలు, మండల కేంద్రాల్లో వామపక్షాలు నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో అంబేడ్కర్ అభిమానులు, ప్రజాస్వామిక వాదులు పాల్గొనాలని కోరుతున్నామన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గం నుండి మధ్యాహ్నం 1 గం వరకు నిరసన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు కొల్లి రవి, రైతు కూలీ సంఘం నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దువ్వ శేషబాబ్జీ, ఎం. రాజశేఖర్, పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# పలు పరామర్శల్లో ఎమ్మెల్యే కాగిత



**కృత్తివెన్ను,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలంలో గల కృత్తివెన్ను మరియు సంగమూడి గ్రామాల్లో ఇటీవల అకాల మరణం చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల యొక్క కుటుంబాలను పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శనివారం నాడు పరామర్శించారు. పరామర్శల్లో భాగంగా భార్యను కోల్పోయిన ఈగలపాటి రామన్న ను తల్లిని కోల్పోయిన భూపతి నాగయ్య (టైలర్ )ను ఇటీవల మరణించిన నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు పరామర్శల్లో ఎమ్మెల్యే తో పాటు స్థానిక ఉమ్మడి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మానికి మనుస్మృతి ప్రామాణిక కాదు - డా.బూరగడ్డ శ్రీనాధ్

**పెడన,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** హిందూధర్మం లో కులవివక్షకు తావులేదు-భగవద్గీత హిందూమతం లో కులవివక్షకు తావులేదని కులవివక్ష అనేది సనాతన ధర్మం లో అంతర్గత అంశం కాదని విస్వహిందూ పరిషత్ కృష్ణాజిల్లా అధ్యక్షుడు డా.బూరగడ్డ శ్రీనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. హిందూధర్మం ప్రాథమిక గ్రంథాలు తత్వాలను సమగ్రంగా విశ్లేషించడం మరియు వాటిని ఆచరించడం ఆధారంగా ఉందన్నారు.. కొన్ని పురాతన చారిత్రిక ఆచారాలు కుల విభజనలను స్థాపించడంలో సహాయపడినప్పటికీ ఈ ఆచారాలు హిందూవాదం యొక్క అత్యంత గౌరవనీయమైన శాస్త్రాలలో వ్యక్తీకరించిన ప్రాథమిక సూత్రాలను ప్రతిబింబించవని తెలియజేశారు. కులంపై జరిగే చర్చలలో తరచుగా ప్రస్తావించబడే మనుస్మృతిని హిందువాదం యొక్క నిర్దిష్టమైన ధార్మిక గ్రంథంగా పరిగణించకూడదని అది ఒక ప్రత్యేక చారిత్రిక సందర్భంలో సామాజిక నిబంధనలను ప్రతిబింబించే పరిపాలనా పత్రం మాత్రమేనని పరిపాలికులమని చెప్పుకునే నాటి బ్రిటీషర్లు మరియు పండితుల అనువాదాలు తరచుగా హిందువాదం యొక్క సారాన్ని తప్పుగా ప్రదర్శించాయని మరియు వక్రీకరించాయని అన్నారు. సనాతన ధర్మం అనేది సాధారణంగా హిందువాదంగా పిలువబడే విభిన్న విశ్వాసాల,వివిధ ఆచారాల మరియు బహువిధ తత్వాలను కలిగి ఉన్న సమృద్ధి మరియు ప్రాచీన సంప్రదాయం.ఈ సంప్రదాయానికి కేంద్రంగా ఉన్నది భగవద్గీత,ఇది తన అనుచరుల కోసం ప్రాథమిక గ్రంథంగా పనిచేస్తుంది. గీత కేవలం ధార్మిక శాస్త్రం మాత్రమే కాదని గీతోపదేశాలను అనుసరించే వారికి మార్గదర్శకమైన ఫ్రేమ్‌వర్క్‌గా పనిచేస్తుంది.ఇది ప్రతి ఒక్కరి కర్తవ్యము,ధర్మము మరియు ఆధ్యాత్మిక జ్ఞానానికి ప్రయాణం వంటి అంశాలను ప్రతిబింబిస్తుందని., వ్యక్తిగత చైతన్యం మరియు నైతిక ప్రవర్తన యొక్క ప్రాముఖ్యతను ప్రముఖ్జంగా తెలియజేస్తుందన్నారు. అనేక సంవత్సరాలుగా హిందూవాదంపై రుద్దబడిన కుల విభజన అనేది భగవద్గీత మరియు రామాయణం మహాభారతం వంటి సనాతన ధర్మానికి మూలమైన శాస్త్రాలలో గ్రంథాలలో ఎక్కడా కనిపించదని ... భగవద్గీత స్పష్టంగా అన్ని జీవుల మధ్య సమానత్వం యొక్క సూత్రాన్ని ప్రోత్సహిస్తుందని.. 5వ అధ్యాయంలోని 18వ శ్లోకంలో ఒక విద్యావంతుడు ఒక ఆవు



ఒక ఏనుగు ఒక కుక్క కులం తక్కువగా ఉన్న వ్యక్తిని సమాన గౌరవంతో చూడాలని ఈ సమానత్వ దృక్పథాన్ని ప్రామాణికంగా పేర్కొంటుందని. ఈ ముఖ్యమైన పాఠం అన్ని జీవ రూపాల అంతర్గత విలువను మరియు వాటి ఉండవలసిన పరస్పర సంబంధాన్ని తెలియజేస్తుందని తెలియజేశారు. భగవద్గీతలో ప్రస్తావించిన భావనలు ఆధునిక సమాజంలో సోషలిజం,సామాజిక సమానత్వం మానవహక్కులు జంతు హక్కులు పర్యావరణ స్థిరత్వం చుట్టూ జరుగుతున్న చర్చలతో సరిపోలుతుందని.. శ్రీ కృష్ణుని పాఠాలు వ్యక్తులు తమ సామాజిక స్థితి లేదా వంశం ఆధారంగా కాకుండా వారి కర్మలు మరియు నైతిక స్వభావం ఆధారంగా గౌరవించబడే సమాజ నిర్మాణాన్ని ప్రోత్సహిస్తాయని,. ఈ దృష్టి సమకాలీన సామాజిక న్యాయం మరియు సమానత్వం యొక్క ఆలోచనలతో సమన్వయంగా ఉందని, అన్ని సామాజిక సభ్యుల మధ్య కరుణ గౌరవం అర్థం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు.. ఒక్కమాటలో చెప్పాలంటే భగవద్గీతలో వ్యక్తం చేసిన సనాతన ధర్మం యొక్క ప్రధాన సూత్రాలు, కులం మరియు సామాజిక వర్గీకరణ యొక్క పరిమితులకు అతీతమైనవని ఇది ప్రతి వ్యక్తిలోనూ గల అంతర్గత గౌరవాన్ని గుర్తించడానికి ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు..

# సమస్యలు ఉంటే చెప్పండి.... పరిష్కరించుకుందాం - ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ

**జి.కొండూరు,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** మండలంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించుకుందామని ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ అన్నారు.స్థానిక మండల ప్రజా పరిషత్ కమ్యూనిటీ భవనంలో ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడిన మనం ప్రజలకు జవాబుదారీతనంగా వ్యవహరించాలన్నారు. మండల అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.అలాగే అధికారులు కూడా సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.అంతకు ముందు సమావేశంలో మండల పరిషత్ నిధులతో జరిగిన అభివృద్ధి, అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలు, గడచిన మూడు నెలల కాలంలో ఖర్చు చేసిన నిధులు, ప్రణాళిక తదితర అంశాలను ఎంపీడీవో సభ్యులకు చదివి వినిపించారు.శాఖల వారీగా అధికారులు ఆ శాఖలకు సంబంధించి అమలవుతున్న పథకాలు,అభివృద్ధి పనులు గురించి సభ్యులకు వివరించారు. సమావేశంలో పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు వివిధ సమస్యలను లేవనెత్తారు.ముఖ్యంగా గడ్డమణుగు గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు నూతక్కి అపర్ణ తమ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు






శాతం తగ్గిపోతుందని, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడానికి ఏం చర్యలు తీసుకున్నారు అని ఎంఈఓ ను ప్రశ్నించారు.ప్రైవేట్ స్కూల్లో ఫీజుల నియంత్రణ ఉండాలని, ఏ తరగతికి ఎంత వసూలు చేసేది స్పష్టంగా తల్లిదండ్రులకు తెలిసేలా ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు బోర్డు ఏర్పాటు చేయించాలని కానీ అలా ఎక్కడ జరగటం లేదన్నారు.దీంతో కొందరు ఎంపీటీసీ సభ్యులు టీడీపీ గవర్నమెంట్ అంటేనే కార్పొరేటర్ సంస్థలకు కొమ్ము కాసే ప్రభుత్వం అని ప్రజలు చెప్పుకుం టున్నారని ఎద్దేవా చేశారు.అలాగే చెరువు మాధవరం సర్పంచ్ ఎన్ఎస్పి కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు.ఇదిలా ఉంటే కొన్ని శాఖలకు సంబంధించిన అధికారులు సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు కాగా, హాజరైన అధికారులలో కొంతమంది వారి వంతు వచ్చే వరకు వేచిఉండి సభ మధ్యలోనే వెళ్లిపోతు న్నారు.అలా మధ్యలో వెళ్లి పోవడమేంటని కొందరు ప్రజా ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి వై.బసవ లింగేశ్వర రావు,కార్యాలయ సిబ్బంది,గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రాకతో అన్నక్యాంటీన్లకు మహర్దశ

● పేద, సామాన్య ప్రజలకు కూరగాయల ధరలు అందుబాటులో ఉండాలి.. ధరలు భారం కాకూడదు

● ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య



**నందిగామ,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** అన్నార్తుల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడు తున్నాయి.పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు మళ్లీ తెరచుకోవడంతో సర్వత్ర హర్షం వ్యక్తమవుతోందని ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం పట్టణంలోని అన్న క్యాంటీన్ ను సౌమ్య సందర్శించారు.నల్లాని బుల్లెమ్మ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుమారులు రామ్మోహన్, రవి కుమార్ లు అన్న క్యాంటీన్లో అన్నదానం చేయడం పట్ల సౌమ్య వారిని అభినందించారు.ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ అన్న క్యాంటీన్లను మూసి వేశారని,అయితే రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టగానే అన్నక్యాంటీన్ల వ్యవస్థను పునఃప్రారంభిం చిందన్నారు. అన్నక్యాంటిన్లు అందుబాటులోకి రావడంతో పేద, సామాన్య తరగతి ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్నక్యాంటీన్లు మూసివేసినా టీడీపీ నేతలు స్వచ్ఛందంగా గత ఐదేళ్లుగా వాటిని నడిపి పేద వర్గాల ఆకలి తీర్చారు. పేదల కడుపు నింపుతున్న అన్నక్యాంటీన్లకు పూటపూటకు ప్రజాదరణ పెరుగుతూ వస్తోందన్నారు . నియోజకవర్గ కేంద్రానికి వివిధ సమస్యలు తెలపడానికి వచ్చే పేదలకు అన్న క్యాంటిన భోజనంతో ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతోందన్నారు. అనంతరం తంగిరాల సౌమ్య స్థానిక కూటమి నేతలతో కలిసి రైతు బజారును సందర్శించారు.ధరలను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా సాధారణ ధరలకే విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతు బజార్లలో కూరగాయలు విక్రయించే ధరల పట్టిక తప్పని సరిగా ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# తెలుగింటి ఆడపడుచులు తొలి అడుగుకు శ్రీకారం



**విస్సన్నపేట,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** సమాజంలో వేల సంవత్సరాలగా మహిళల పాత్ర అనేక ఒక గొప్ప మార్పులు లోను అవుతూ వచ్చిన నాడు మాతృ సామ్యక వ్యవస్థ నుండి నేడు పితృ సామ్యక వ్యవస్థ వ్యవస్థ నడుస్తున్న నాటి ఉమ్మడి కుటుంబం నుండి నేటి ఏకత్వం వరకు ప్రతి కుటుంబానికి ఆడదే ఆధారం అనే నానుడి బహుళ ప్రాచుర్యం పొందిన విషయం అందరికి తెలిసిందే. ప్రాచీన కాలంలో పురుషులతో సమాన స్థాయి కలిగి ఉన్న మహిళలు మధ్యయుగంలో అధమ స్థాయికి అణచబడటం అనేకమంది సంఘసంస్కర్తలు తిరిగి వారికి సమాన హక్కులు కల్పన కోసం కృషి చేయడం అలా భారతదేశంలో మహిళల చరిత్ర అనేక సంఘటనల సమాహారంగా ఉన్నది అనేది చరిత్ర మనకు తెలియజేస్తుంది. భారతదేశంలో మహిళలు స్వాతంత్రానికి ముందు ఝాన్సీ లక్ష్మీబాయి రాణి రుద్రమ వంటి వీరనారీమణులతో పాటు స్వతంత్ర అనంతరం దేశ రాష్ట్రపతి ప్రధానమంత్రి లోక్ సభ సభాపతి ప్రతిపక్ష నాయకులు వంటి అత్యున్నత పదవులను అలంకరించడమే కాకా ప్రతి రంగంలోనూ పురుషులకు పోటీగా మహిళలు డీ కొట్టటం సర్వత్రా తెలిసిందే. ఈనాడు కలెక్టర్ ఎమ్మెల్యే ఎంపీ ఎం ఆర్ ఓ ఎంపీడీవో ఎస్ ఐ వ్యవసాయ అధికారులు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గ్రామ సర్పంచ్ తదితరులను ప్రత్యక్ష ఎన్నికలలో ఘన విజయాలు సాధించి ప్రజలకు సేవ చేయటం మనం చూస్తూనే ఉన్నాం. పుట్టిన బిడ్డకు పెరిగే సమయంలో అడుగులు మాటలు నేర్పుతూ తొలి గురువుగా అమ్మలు తమ శక్తివంతమైన పాత్రను పోషించి దేశానికి ఎందరో మేధావులను అందిస్తున్నట్లుగానే స్థానిక మండలంలో పొదుపు సంఘాల ద్వాక్రా అక్క చెల్లెలు తమ కుటుంబానికి విద్యుత్ బిల్లులు తగ్గించేందుకు అభివృద్ధి పథంలో విస్సన్నపేట మండలాన్ని నడిపే లక్ష్యంగా ప్రతి ఇంట సోలార్ ఏర్పాటుకు అడుగులు వేయటం శుభ సూచకమనే చెప్పాలి. గృహిణి తలుసుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదు అనే సత్యాన్ని నిరూపించేందుకు నడుము కట్టినట్లుగా తెలుస్తోంది. 78000 సబ్సిడీతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సౌజన్యంతో సోలార్ కనెక్షన్లను పొందేందుకు తెలుగింటి ఆడపడుచులు బాధ్యతాయుతంగా తొలి అడుగు వేసి శ్రీకారం చుట్టడం కోసమేరుపుగా చెప్పుకోవచ్చు.

# రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి






**విస్సన్నపేట,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామ గ్రామాన ఏపీ ప్రభుత్వం ఆదేశాలతో డిసెంబర్ 6 నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి తెలిపారు. శనివారం కొర్లమండ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో భూ సంబంధిత చేర్పులు మార్పులు మరియు ఇతర భూ సంబంధిత వ్యత్యాసాల లావాదేవీల కొరకు దరఖాస్తులు తీసుకున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కే రాజా రీ సర్వే డిటి భాస్కర్, ఆర్ ఐ సుజాత విఆర్ఓ పాండు టిడిపి నాయకులు మల్లంపల్లి వెంకటేశ్వరరావు ఎన్ వెంకటేశ్వరరావు కుప్పాల వారి ట్యాంక్ నీటి సంఘం అధ్యక్షులు తోట శ్రీనివాసరావు, మండల సర్వేయర్ శంకరరావు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తెల్ల దేవరపల్లి పరిధిలోని ఉప కేంద్రం కొర్లమండ ఆరోగ్య సిబ్బందితో వైద్య సేవలు అందించారు .

# మాట నిలబెట్టుకున్న మంత్రి సుభాష్

● శలపాక బాధిత కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సహాయం



**రామచంద్రపురం,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** సాధారణంగా రాజకీయ నాయకులు ఎన్నో హామీలు ఇస్తుంటారు.. పని ఒత్తిడిలో పడి మర్చిపోతుంటారు.. ఇది సాధారణంగా జరిగేదే.. కానీ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాటిస్తే తప్పకుండా నూరు శాతం అమలు చేస్తారని మరోసారి నిరూపించుకున్నారు. వివరాల్లోకి వెళితే గత దీపావళి పండుగ రోజున కాకినాడ జిల్లా కాజులూరు మండలం శలపాక గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఆ కుటుంబాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం వేరు వేరుగా ఆ కుటుంబాలను పరామర్శించి అప్పటికప్పుడు మట్టి ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఆ తర్వాత మంత్రి సుభాష్ బాధితులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఆ సమయంలో భర్తను కోల్పోయి ఎనిమిది నెలల చిన్నారితో ఉన్న బత్తుల శ్రీవల్లి ను చూసి మంత్రి చలించిపోయారు. భర్తను కోల్పోయి ఉపాధి కరువైన అభాగ్య మహిళను, ఆ చిన్నారిని ఆదుకుంటానని మాట ఇచ్చారు మంత్రి సుభాష్. ఆ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ చిన్నారి పవన్ కుమార్ భవిష్యత్తు కోసం రూ.50 వేలు చెక్కును శలపాక గ్రామ సర్పంచ్ పోతుల గనిరాజు, మాజీ సర్పంచ్ పోతురాజు భీమారావులకు అందజేశారు. సాటి మనిషిగా, మానవత్వంతో రూ.50 వేల చెక్కును మంత్రి సుభాష్ తన వ్యక్తిగత నిధుల నుంచి ఇచ్చి మరోసారి మానవత్వం చాటుకున్నారని పలువురు ప్రశంసించారు.మంత్రి సుభాష్ దాతృత్వం కోసం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని,ఇప్పటికే రామచంద్రపురం నియోజవర్గంలో అనేకమంది వికలాంగులు,వృద్ధులు, వితంతువులకు తన వ్యక్తిగత నిధులను హెచ్చించి ఆర్థిక సహాయం అందిస్తూ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్నారు. మంత్రి సుభాష్ రాజకీయాల్లో రాకముందే గత 20 ఏళ్లుగా సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండి ఎంతోమందికి ఆర్థికంగా ఆదుకున్నారు. శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ (ఎస్ఎఎఫ్) ద్వారా నిరు పేదలను ఆదుకునేందుకు ఇటీవల మంత్రి సుభాష్ రూ.1 కోటి భూరి విరాళం ప్రకటించిన సంగతి తెలిసిందే.

# రాజకీయ రంగానికి సెలవు ప్రజారంగానికి దగ్గరగా ఉంటాను



**విజయవాడ,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** ప్రజలకు మరింత సేవ చేసేందుకు రాజకీయాలకు రాజీనామా చేస్తున్నాని వైసిపి నాయకులు,మాజీ ఐఎఎస్ అధికారి ఇంతియాజ్ అహమ్మద్ అన్నారు.గురువారం మొగల్రాజుపురంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసేవా చేయడం,సాహిత్యం,పేదరికంలేని సమాజం చేయలనే లక్ష్యానికి రాజకీయాలు అడ్డంకిగా మారాయని అన్నారు. కర్నూలు ప్రజలకు సేవా చేయాలనే ఉద్దేశ్యంతో ఎన్నికలలో నిలబటం జరిగిందన్నారు. ఫలితం తెలిసిందే అనే అన్నారు.ఎన్జీవోలతో కలసి పేదరికం లేని సమాజం కోసం కృషీ చేస్తున్నాని అన్నారు. ప్రజాసేవా చేయడానికి మరింత అవకాశం లభిస్తున్నాని కర్నూలు ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.

# పేదల పెన్నిధి కార్మిక పక్షపాతి జనార్ధన్ రెడ్డి.

**- గాలి బాలాజీ ఘన నివాళి**



**కూకట్ పల్లి,డిసెంబర్ 28(వార్తాప్రభ):**దివంగత నేత పేదల పెన్నిధి పి. జనార్ధన్ రెడ్డి 17 వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టెంపుల్ బస్ స్టాప్ వద్ద పిజెఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తదుపరి పేదలకు పండ్లు పంచడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దివంగత మాజి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతిచెందిన కారణంగా పార్టీ ఆదేశాలు మేరకు సంతాప దినాల ప్రకటన మేరకు నిర్వహించలేదు. ఈ సందర్భంగా గాలి బాలాజీ మాట్లాడుతూ పిజెఆర్ అంటే కాంగ్రెస్ పార్టీ సైనికుడు అని చివరకి తన మరణంకూడా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినం నాడే పొందిన గొప్ప నాయకుడని, పేద ప్రజల గొంతు తడపటం కోసం సొంత పార్టీ పైనే ఖాళీ బిందెల ప్రదర్శన చేసిన పేదల పక్షపతి అని సీ ఎల్ పి నాయకుని గా అలుపెరగని పోరాటం చేసిన యోధుడు అని, అన్న అంటే నేనున్నా అనే జనన్న చిరస్మరణీయుడని కొనియాడారుఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి గాలి బాలాజీ, 114 డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, రామారావు, వెంకటేశ్వర్రావు, పి అర్ నాయుడు, మైనార్టీ నాయకులు ముక్దుమ్, రాజేష్ గౌడ్, సాయి లడ్డు, 114 డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రంగస్వామి, ఉపాధ్యక్షుడు భార్గవ్, సురేష్, అంజి, ప్రసాద్, షకీల్ లు పాల్గున్నారు.

## పీజేఆర్ కు ఘన నివాళులు అర్పించిన కుమార్ యాదవ్.



**కూకట్ పల్లి,డిసెంబర్ 28 (వార్తాప్రభ)** :మాజీ మంత్రి సీఎల్పీ నాయకుడు పి జనార్ధన్ రెడ్డి 17 వర్ధంతి సందర్భంగా జగద్గిరిగుట్టలోని పీజేఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ అసెంబ్లీలో పేదల పక్షాన నిలబడి పేదల అభివృద్ధి కోసం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడు పీజేఆర్ అని అన్నారు.

## శిల్పారామంలో సందర్శకులను ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 28 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో నిర్వహిస్తున్న అల్ ఇండియా క్రాఫ్ట్ మేళ సంద ర్శకులను ఆకట్టుకుంటుంది.ప్రతి రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం కూచిపూడ ి,భరతనాట్యం నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్న వి.ప్రవల్లిక శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో రంగపూజ, ఆనంద నర్తన గణపతిమ్



అమ్మనీరాజనం,రామాయణం నృత్య రూపకం,శివ పార్వతి నృత్యం,రుక్మిణి ప్రవేశం యుక్త, సహస్ర,మేధా, నక్షత్ర,హంసిని, చిన్మయి,వేదిక,ధృతి,మాన్య , యశస్వి,అనన్య మొదలైన వారు ప్రదర్శించారు.నాసా లో సైంటిస్ట్ గ వృత్తి నిర్వహిస్తూ హౌస్టన్ నుండి విచ్చేసిన స్పేస్ సైంటిస్ట్,భరతనాట్య కళాకారిణి డాక్టర్ కావ్య భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి ,ఓంకార కారిణి,జయ్ మాధవ మదన, తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

## కామారెడ్డి పట్టణంలో 44వ వార్డు బిజెపి కార్యకర్త సమావేశం

**బూత్ 220 మరియు 247 అధ్యక్షులు ఎన్నిక ఏకగ్రీవం**



**కామారెడ్డి,డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి పట్టణం 44వ వార్డు బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థాగత మార్పుల్లో భాగంగా 220 బూత్ అధ్యక్షుడిగా నవీన్ యాదవ్ ని, 247 బూత్ అధ్యక్షుడిగా శివ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అనంతరం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వీపుల్ జైన్ బూత్ అధ్యక్షులని సన్మానించడం జరిగింది.

# మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

**పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)** పాల్వంచ, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సత్యసాయి గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి, ఈ మహిళా శక్తి క్యాంటీన్ లో దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, గతంలో డ్వాక్రా మహిళా సంఘాల అక్కచెల్లెమ్మలకు 0% వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనీదేనని నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి తొలి ప్రాధాన్యతనిస్తూ మహాలక్ష్మి, గృహలక్ష్మి లాంటి పథకాలతో మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాల మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మహిళా సంఘ సభ్యులు, , తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రతిష్టాత్మక పిలుపు!!

- "రిపబ్లిక్ డే పరేడ్"కు ఎన్.సి.సి. విద్యార్థి హుస్సేన్ ఎంపిక
- ప్రతిభకు ఏదో ఒక రోజు సరైన గుర్తింపు
- గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా

**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రతిభకు ఏదో ఒక రోజు సరైన గుర్తింపు లభిస్తుంది అని అన్నారు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా. ఈ మేరకు శనివారం ఆ కళాశాల ఎన్.సి.సి. విద్యార్థి మహమ్మద్ మక్బూల్ హుస్సేన్ 2025 దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల పరేడ్ కు ఎంపిక అయిన నేపథ్యంలో కళాశాల ప్రిన్సిపల్, ఎన్.సి.సి.ఆఫీసర్ తిరుపతి అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..... ప్రతిభకు ప్రతిష్టాత్మక పిలుపు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. విద్యార్థులు తమ కష్టాన్ని నమ్ముకుని జీవితంలో ఉన్నతమైన స్థానానికి ఎదగాలి అని సూచించారు. వివిధ క్యాంపులలో, వివిధ దశలలో ప్రతిభను చాటి రిపబ్లిక్ డే పరేడ్ కు హుస్సేన్ ఎంపిక కావడం నిజంగా గర్వకారణమని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు సుబ్బారావు, సవిత, శారద, కిరణ్మయి, ఆంజనేయులు, శ్రీదేవి, రామకృష్ణ



తదితరులు పాల్గొన్నారు.

# దరువు అంజన్నకు ఘన సత్కారం

- విశ్వకర్మ హక్కుల సాధనకై ఉద్యమిస్తా : దరువు అంజన్న
- విశ్వకర్మ కుటుంబంలో జన్మించిన దరువు అంజన్న మా జాతి రత్నం : కౌలే జగన్నాతం
- విశ్వకర్మ సంఘాలన్నీ ఐక్యం కావాలి : మురళి, విశ్వనాధులు రమేష్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 28 (వార్తాప్రభ)**మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించి, ఉద్యమాన్ని ఉద్రుతలూగించిన ఘనత మా విశ్వకర్మ జాతిరత్నం దరువు అంజన్నకు దక్కుతుందని అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం అన్నారు,అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యమకారుడు దరువు అంజన్నను ఘనంగా సత్కరించరు, ఈ సందర్భంగా కౌలె జగన్నాథం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా విశ్వకర్మల హక్కుల సాధనకై ఎన్ని పోరాటాలు చేసినా విశ్వకర్మ బతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఎన్ని ప్రభుత్వాలు మారినా విశ్వకర్మ జీవితాల్లో మార్పు రాలేదని అన్నారు.సంఘ కోశాధికారి మురళి మాట్లాడుతూ ఈ కార్పొరేట్ ప్రపంచంలో విశ్వకర్మలు అణిచివేతకు గురయ్యారని ఇకనైనా వారి జీవితాల్లో మార్పు రావాలని కోరుకుంటున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షులు విశ్వనాధుల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విశ్వకర్మల మనుగడకై ముందుకు రావాలని కోరారు. ప్రజా ఉద్యమ కళాకారుడు దరువు అంజన్న మాట్లాడుతూ,10 ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో విశ్వకర్మలకు చిల్లి గవ్వ కూడా దక్కలేదని, విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి మొండి చేయి చూపించారని దుయ్యబట్టారు, ఇతర కులస్తులకు కుల సంఘ భవనాలు నిర్మించి ఉప్పల్ భగాయతులో విశ్వకర్మలకు మాత్రం భవనం నిర్మించలేదని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విశ్వకర్మ కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించి నిధులు కేటాయించి విశ్వకర్మలకు న్యాయం చేయాలని కోరారు. నేడు జరుగుతున్న పరిణామాలలో మార్పు రావాలంటే విశ్వకర్మ యువత ముందుకు వచ్చి పోరాడాలని విశ్వకర్మ యువకులకు పిలుపునిచ్చారు, మహాసభ మహిళా విభాగం నాయకురాలు మంజులా మాట్లాడుతూ నేటి ఉద్యమంలో మహిళలు సైతం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ జాతీయ నాయకులు, జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# చెత్త దుర్గంధంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టండి

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**నిజాంపేట్ డిసెంబర్ 28 (వార్తాప్రభ)** : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద రాత్రి వేళల్లో చెత్తను అక్రమంగా డంపింగ్ చేయడం వల్ల దుర్గంధంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శనివారం అధికారులతో కలిసి అక్రమ డంపింగ్ జరుగుతున్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా హిల్ కౌంటింగ్ వాసులు రాత్రి వేళల్లో అక్రమ చెత్త డంపింగ్ తో దుర్గంధం వస్తుందని ఈ విషయాన్ని ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ రాత్రి వేళల్లో అక్రమంగా చెత్త డంపింగ్ చేస్తున్న వారిపట్ల కఠినంగా వ్యవహరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ సాబేర్ అలీ, డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసి అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, రవికిరణ్, ఆగం రాజు, బొర్ర దేవి చందు ముదిరాజ్, ఏఈ ప్రవీణ్, వాటర్ వర్క్స్ డీజీఎం చంద్రమౌళి, మేనేజర్ సౌమ్య, ఎన్విరాన్మెంటల్ ఏఈ సూకృతా రెడ్డి, సర్వేయర్ లక్ష్మి, వివిధ శాఖల అధికారులు , పలు డివిజన్ల అధ్యక్షులు, స్థానిక నాయకులు, హిల్ కౌంటీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి కార్మికుల పక్షపాతి స్వర్గీయ పి.జనార్దన్ రెడ్డి కి ఘన నివాళి- భాషిపాక నాగమణి యాదగిరి.

**కూకట్ పల్లి,డిసెంబర్ 28(వార్తాప్రభ):**స్వర్గీయ పి జనార్ధన్ రెడ్డి 17 వర్ధంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ రిక్షా పులర్స్ కాలనీ మరియు పీజేఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ఉన్నటువంటి విగ్రహాలకు వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ భాషిపాక నాగమణి యాదగిరి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.పేద ప్రజల పక్షాన నిలబడి వారి అభ్యున్నతికి కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేసిన మహానీయుడు మహానేత పి .జనార్ధన్ రెడ్డి అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. పేద ప్రజలకు ఎంతో సేవ చేశారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దంగుల మూకయ్య. దొరపల్లి పరుశు రాములు.డి లింగయ్య.కిషన్ రావు.షేక్ హయత్.నాగుల మల్లేష్.డాన్ వెంకట్. కుమార్ యాదవ్.పోసాని శ్రీనివాసరావు.బోడ అశోక్.బొల్లం యాకయ్య. ఎండి యూసుఫ్. భూషయ్య. రామ్మోహన్.ఎన్ ఎస్ యు ఐ నాయకులు శ్యామ్.మహిళా నాయకులు,చిలుక శాంతమ్మ, హేమలత.,సంఘీ విజయ,భాగ్యలక్ష్మి,శిరీష తదితరులు పాల్గొన్నారు.



వార్తా ప్రభ

# హైదరాబాద్

## గబ్బు తరలింపుకు పట్టిన చీడ!!

- కొత్త ట్రాక్టర్ ఏర్పాటులో ఏళ్ల తరబడి జాప్యం
- వాటర్ ట్యాంక్ నిర్మాణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం
- 20వ డివిజన్ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్



**పెద్దపల్లి/ రామగుండం: డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**గబ్బు తరలింపుకు పట్టిన చీడ ఎప్పుడు వదులుతుందో అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు రామగుండం నగర పాలక సంస్థ 20వ డివిజన్ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ మేరకు శనివారం మీడియా ప్రకటనలో కొత్త చెత్త ట్రాక్టర్ ఏర్పాటు, వాటర్ ట్యాంక్ నిర్మాణంకు సంబంధించిన విషయాలను వెల్లడించారు. కొత్త ట్రాక్టర్ ఏర్పాటులో ఏళ్ల తరబడి జాప్యం జరుగుతుండడం, పాత ట్రాక్టర్ సరిగా పనిచేయక, తరచూ రిపేర్లు వస్తుండడం, పారిశుద్ధ్య కార్మికుడు సైతం లేకపోవడం వలన డివిజనులో పారిశుద్ధ్యం కుంటుబడుతున్నదని, అనేక సమస్యలు తలెత్తుతున్నవని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వాటర్ ట్యాంక్ నిర్మాణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన పనులు పూర్తికాక తాగునీటి సమస్య ఉత్పన్నమవుతుందని, సదరు కాంట్రాక్టరుపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి అని ప్రకటనా ముఖంగా డిమాండ్ చేశారు కార్పోరేటర్ సతీష్ కుమార్.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**నిజాంపేట్ డిసెంబర్ 28 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దుండిగల్ మున్సిపాలిటీ,130 , 125, 126డివిజన్ల లోని చెందిన వాసులు పి. సుజాత,వెంకమ్మ, క్రిష్ణ , షేక్ నూరిస్సా, శ్రీలత లకు 60,000రూ, నరేష్ కు 40,000, రూ లలిత కు 47,500/- సీఎంఆర్ఎఫ్-మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డా.ఆవిజే జేమ్స్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బుయ్యని శివ, సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, పండరి రావు, ఎండీ లాయక్, సంతోష్ ముదిరాజ్, ప్రసాద్, నాగి రెడ్డి, హారి, నాగరాజు, ఉస్మాన్, రంగయ్య, షఫీ, భాస్కర్ రెడ్డి, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ విందుకు రమ్మని కే.యం. ప్రతాప్ కు ఆహ్వానం

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,132 జీడిమెట్ల డివిజన్ చర్చి పాస్టర్లు క్రిస్మస్ పండుగ సందర్భంగా, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ ని శనివారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, క్రిస్మస్ విందుకు ముఖ్యఅతిథిగా విచ్చేయమని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రిస్టియన్ సోదర సోదరీమణులకు, వారు అందరూ కలిసి ఐక్యంగా ఒకే చోట కలయికగా ఉండాలనే ఆకాంక్షతో, వారికి విందును ఏర్పాటు చేసుకోవడానికి సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా క్రిస్టియన్ సోదర సోదరీమణులందరూ కుత్బుల్లాపూర్ గ్రామంలోని యెహోవా నిస్సి చర్చ్ కు, విచ్చేసి, క్రిస్మస్ విందులో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో 132 జీడిమెట్ల డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు స్వీత్ బాబు,ఉపాధ్యక్షులు మార్క్, ప్రధాన కార్యదర్శి సత్యానందం, సంయుక్త కార్యదర్శి పాల్,కోశాధికారి జాన్, ఎగ్జిక్యూటివ్ నెంబర్లు రాంబాబు, చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## 2024 విషాదం.. ప్రముఖులు కాలగర్భంలోకి..

మరో మూడు రోజుల్లో 2024 సంవత్సరం ముగియబోతోంది. కొత్త సంవత్సరానికి గ్రాండుగా వెల్ కం చెప్పేందుకు ప్రపంచం సిద్ధం అవుతోంది. అందులోనూ మన దేశ ప్రజలు కూడా కొత్త సంవత్సరం సందర్భం కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అయితే.. 2025 ఎలా ఉండబోతున్నా.. 2024 మాత్రం పలు విషాదాలను మిగిల్చింది. పలువురు ప్రముఖులు ఇదే ఏడాదిలో తనువు చాలించారు. ముఖ్యంగా టాటా గ్రూప్స్ మాజీ చైర్మన్ రతన్ టాటా. ఈయన ఈ ఏడాది అక్టోబర్ 9న చనిపోయారు. టాటా గ్రూప్ ప్రపంచస్థాయికి ఆయన నాయకత్వంలోనే ఎదిగింది. అలానే.. దిగ్గజ వ్యాపారవేత్తల్లో రతన్ టాటా ఒకరిగా నిలిచారు. మార్గదర్శకుడిగా, మానవతావాదిగానూ ఆయనకు పేరుంది. దేశానికి ఎలాంటి ఆపద వచ్చినా సాయం చేయడంలో ఆయన ముందుండేవారు. కరోనా సమయంలనూ దేశ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. రూ.500 కోట్లు సాయం అందించారు. అలాగే.. దేశంలో ఎక్కడైనా ఎప్పుడైనా ఎలాంటి విపత్తు ఎదురైనా సాయం అందించేందుకు తాను ఉన్నా అని ముందుకొచ్చేవారు. లాభాపేక్ష కోసమే అని కాకుండా దేశ ప్రయోజనాల కోసమే ఆయన తన వ్యాపారాన్ని కొనసాగించారని చెప్పాలి. అందుకే టాటా గ్రూపు సంపదలో ఎక్కువ శాతం ట్రస్ట్‌ల ద్వారా ధార్మిక కార్యక్రమాలకు అందించేవారు. ప్రముఖ తబాలా విధ్వంసుడు, గ్రామీ అవార్డు గ్రహీత జాకీర్ హుస్సేన్ డిసెంబర్ 15న చనిపోయారు. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో ఆయన మృతిచెందారు. జాకీర్ హుస్సేన్ తన సంగీతంతో లక్షలాది మంది హృదయాలను కొల్లగొట్టారు. 1951, మార్చి 9న ఆయన ముంబైలో జన్మించారు. 2023లో పద్మవిభూషన్, మూడు గ్రామీ అవార్డులతో పాటు అనేక ప్రశంసలను సొంతం చేసుకున్నారు. జాకీర్ హుస్సేన్ సంగీత ప్రయాణం చిన్న వయసులోనే ప్రారంభం అయింది. కేవలం 11 ఏళ్ల వయసులోనే ఆయన తన మొదటి సంగీత కచేరీని అమెరికాలో ప్రదర్శించారు. ఆయన తొలి ఆల్బర్ 'లివింగ్ ఇన్ ది మెటీరియల్ వరల్డ్' 1973లో రిలీజ్ అయింది. పేరుగాంచిన తవా, థాలీ వంటి వంటగది పాత్రలతో కూడా ఆయన సంగీతాన్ని సృష్టించే అంత ఘటికుడు. జాకీర్ హుస్సేన్ జార్జ్ హారిసన్ 1973 ఆల్బర్ లివింగ్ ఇన్ ది మెటీరియల్ వరల్డ్, జాన్ హ్యాండీ 1973 ఆల్బమ్ హార్డ్ వర్క్‌లో భాగస్వామిగానూ ఉన్నారు. ఆయన వాన్ మోరిసన్ 1979 ఆల్బమ్ ఇన్ టు ది మ్యూజిక్ అండ్ ఎర్త్, విండ్ అండ్ ఫైర్ 1983 ఆల్బమ్ పవర్‌లైటులోనూ ప్రదర్శనిచ్చారు. ఇక సీనియర్ రాజకీయ నాయకుడు, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు సీతారాం ఏచూరి సెప్టెంబర్ 12న కన్నుమూశారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి జీవితకాలం ఉన్నారు. కార్మికుల హక్కుల కోసమే పోరాడారు. ఆయనకు తెలుగు రాష్ట్రాలతోనూ ప్రత్యేక అనుబంధం ఉంది. కాలమిస్టుగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా గుర్తింపు పొందారు. సీతారాం ఏచూరి 2005 నుంచి 2017 వరకు కూడా రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడిగా 1992 నుంచి కొనసాగారు. తొలిసారి 1974లో ఎస్ఎఫ్ఐలో చేరారు. 1975లో సీపీఎం ప్రాథమిక సభ్యత్వం తీసుకున్నారు. 1984లో సీపీఎం కేంద్ర కమిటీకి నియామకం అయ్యారు. మీడియా రంగంలో తనదైన ముద్రవేసిన మరో ముఖ్యమైన వ్యక్తి రామోజీరావు. ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు ఇదే ఏడాది జూన్ 8న తనువు చాలించారు. మీడియా రంగంలో ఆయన ఎనలేని సేవలందించారు. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈనాడు పత్రిక, ఈటీవీ చానళ్ల ద్వారా ప్రజలకు ఎంతగానో చేరువయ్యారు. అలాగే.. ప్రజలకు, రైతుకు ఉపయోగపడే చాలా కార్యక్రమాలను తన మీడియా ద్వారా అందించారు. మరీ ముఖ్యంగా విపత్తుల సమయంలో ఆయన తన సేవా కార్యక్రమాలతో బాధితులకు ఎంతగానో అండగా నిలిచారు. వీరితోపాటు ప్రముఖ హిందుస్థానీ శాస్త్రీయ గాయకుడు ఉస్తాద్ రషీద్ ఖాన్ ఈ ఏడాది జనవరి 9న కనుమూశారు. ఆయన తన మధురమైన స్వరంతో అందరినీ ఎంతగానో అలరించారు. ఇక.. భారత ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ రెండు రోజుల క్రితం డిసెంబర్ 26న మరణించారు. ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. సెప్టెంబర్ 26, 1932లో మన్మోహన్ సింగ్ ప్రస్తుతం పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రంలోని గాహ్‌లో జన్మించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి మన్మోహన్ ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందారు. కేంబ్రిడ్జ్ నుంచి పీజీ పట్టా తీసుకున్నారు. అలాగే.. ప్లానింగ్ కమిషన్ చీఫ్‌గా, ఎకనామిక్ అడ్వయిజర్‌గా ప్రభుత్వంలో కీలక హోదాల్లో పనిచేశారు. 1991లో తొలిసారి మన్మోహన్ సింగ్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆ తరువాత ఐదు పర్యాయాలు అసోం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఇక 1991–96 వరకు అప్పటి ప్రధాన పీవీ నరసింహారావు కేబినెట్‌లో ఆర్థిక శాఖ మంత్రిగా కొనసాగారు. తొలి సిక్కు ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి రికార్డుల్లోకెక్కారు. అంతేకాదు.. భారత ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగానూ ఘనత సాధించారు. 2004 నుంచి 2014 వరకు యూపీఏ హయాంలో భారత ప్రధానిగా మన్మోహన్ సేవలందించారు. ఆయన హయాంలోనే ఉపాధి హామీ, ఆర్టీఐ చట్టం అమలులోకి వచ్చాయి. ఇక 2024లో ఆయన రాజ్యసభ సభ్యుడిగా పదవి విరమణ చేశారు. పద్మవిభూషణ్ సహా అనేక అవార్డులు, పురస్కారాలను మన్మోహన్ అందుకున్నారు. అలాగే.. భారత రెండో అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మవిభూషణ్ 1987లో అందుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ జయంతి శతాబ్ది పురస్కారం 1995లో పొందారు. ఆసియా మనీ అవార్డు ఫర్ ఫైనాన్స్ మినిస్టర్ ఆఫ్ ది ఇయర్ 1993–1994లో, యూరో మనీ అవార్డు ఫర్ ఫైనాన్స్ మినిస్టర్ ఆఫ్ ది ఇయర్ 1993లో, యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్ ఆడమ్ స్మిత్ ప్రైజ్ 1956లో, సెంట్రల్ లండన్‌లోని సెయింట్ జాన్ కాలేజీ ద్వారా ప్రదర్శనలో ప్రఖ్యాతి గాంచిన రైట్ ప్రైజ్ 1955లో పొందారు. వీటితోపాటే.. పలు దేశాల అత్యున్నత పురస్కారాలు సైతం మన్మోహన్ సింగ్ అందుకున్నారు.

## పెన్నాడెల్టాకు కండలేరుకు నీరు విడుదల

**జలాశయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దశరథ రామిరెడ్డి**

**నెల్లూరు డిసెంబరు 28 (వార్తాప్రభ)** సోమశిల జలాశయానికి 2800 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నట్లు జలాశయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దశరథ రామిరెడ్డి శనివారం తెలిపారు.



జలాశయం పూర్తి సామర్థ్యం 78 టీఎంసీలు కాగా ప్రస్తుతం జలాశయంలో 71.777 టీఎంసీల నీటిమట్టం నమోదు అయినట్లు ఆయన పేర్కొన్నారు.దీంతో పెన్నా డెల్టాకు 1500 క్యూసెక్కులు కండలేరుకు 1200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.జలాశయం 275 క్యూసెక్కుల నీరు ఆవిరి అవుతుంది.

## చదువు పది..... వృత్తి వెటర్నరీ డాక్టర్?

- జంతువులకు చికిత్స, ఆపరేషన్లు?
- ఎటువంటి అర్హతలు, అనుమతులు లేకుండా జంతు వైద్యశాలలు నిర్వహణ!

**మచిలిపట్నం డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**మనుషులతో అతి తొందరగా మచ్చిక అయ్యే జంతువు కుక్క. అత్యంత విశ్వాసంగా యజమాని దగ్గర ఉంటుంది. ఒక్క కుక్కలే కాదు మనిషి జీవితంలో మమేకమైన అనేక జంతువులు ఉన్నాయి. వాటి నుంచి మనిషి పాలు ఇతర నిత్యవసరాలు పొందుతూ జీవనం సాగిస్తున్నారు. అందుకే మనుషుల వైద్యానికి ప్రభుత్వాలు ఎంతగా ఖర్చు చేస్తాయో అలాగే జంతువుల వైద్యానికి కూడా ప్రభుత్వాలు అంతే ఖర్చు చేస్తాయి. జంతువుల కోసం అనేక ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మించి నిష్ణాతులైన వైద్యులను ప్రభుత్వం ఉద్యోగులుగా నియమించి జంతువులకు వైద్యం అందిస్తున్నారు. అయితే కొంతమంది స్వార్థపరులు మనుషులకు మాత్రమే అధిక ప్రాధాన్యంతనిస్తూ జంతువుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో కొంతమంది వ్యక్తులు కుక్కలను పెంచుకుంటున్నారు. కుక్కల పై ప్రేమతో మేలు రక కుక్కల జాతులను ఇతర రాష్ట్రాల నుంచి ఇతర దేశాల నుంచి కూడా దిగుమతి చేసుకుంటున్నారు. గొప్ప విషయం ఏమిటంటే కొన్ని రకాల జాతి కుక్కలకు ఏసీ కూడా ఏర్పాటు చేసి తమ కుటుంబ సభ్యుల ఒక్కరుగా చూసుకుంటూ వారి దయా గుణాన్ని చాటుకుంటున్నారు.ఇదే అదును చూసుకొని కొంతమంది వక్రబుద్ధితో పదో తరగతి కూడా చదువుకొని వ్యక్తులు జంతు వైద్యులుగా అవతారమెత్తి రెండు చేతుల నిండా సంపాదిస్తున్నారు. మనుషుల వైద్యులుగా కొనసాగాలంటే ఎం బి బి ఎస్, ఎం ఎస్ అంటూ కోర్సులు పూర్తి చేసి, ప్రభుత్వం నుండి అనుమతి పొందాలి. కానీ జంతువుల కి వైద్యం అందించాలంటే ఎటువంటి చదువు లేకపోయినా, ప్రభుత్వం నుండి అనుమతులు లేకపోయినా వైద్యులుగా అవతారం ఎత్తుతున్నారు.మచిలీపట్నం జిల్లా కోర్టు సెంటర్ లోని ఒక ప్రముఖ జంతు మెడికల్ షాప్ లోనే ముందువైపు తాత్కాలిక గది నిర్మించి జంతువుల ఆసుపత్రి నిర్వహిస్తున్నారు. ఎటువంటి క్వాలిఫికేషన్ లేకపోగా ప్రభుత్వ అధికారుల నుండి అనుమతులు లేకుండా జంతువులకు చికిత్స చేస్తున్నారు.




ఏకంగా కుక్కలకు ఆపరేషన్లు చేస్తున్నారు. ఆ క్వాలిఫికేషన్ లేని వైద్యుల అర కొర జ్ఞానంతో చేసే చికిత్సకు అనేక జంతువులు, మృత్యువాత పడి బలైపోయాయి. అయినా వారికి జంతువులపై ప్రేమ, దయ,జాలి గుణం లేదు. ఎన్ని జంతువులు చచ్చిపోతే అంత పెద్ద డాక్టర్ అనే కితాబు కోసం ఎదురు చూస్తున్నారట. పైగా ఒకటి రెండు జంతువులు చావకుండా డాక్టర్ అయిన వారు ఎవరున్నారు? అంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారట. తాజాగా ఓ బుజ్జి కుక్క వైద్యం వికటించి వాంతులు చేసుకుంటూ చావు బతుకుల మధ్య ఊగిసలాడుతోంది.మచిలీపట్నం వెటర్నటీ ప్రభుత్వ వైద్యశాలకు అనుకుని వైద్యశాలను నిర్మించటం కొసమెరుపు. వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రికి వచ్చే జంతు యాజమానులను ఆకర్షించే విధంగా మాటలు చెప్పి జంతువులను (కుక్కలను )తమ వైద్యశాలకు తీసుకువెళ్లి వైద్యం అందిస్తున్నారు. అసలు జంతువులకు, కుక్కలకు వైద్యం అందించాలంటే వెటర్నటి డాక్టర్ పట్టా పొందాలి, ప్రభుత్వం అందించే ట్రైనింగ్ పొంది ఉండాలి. కనీసం డిగ్రీ కూడా అర్హత లేకుండా ఎటువంటి ఎక్స్పీరియన్స్ లేకుండా జంతువులకు చికిత్స అందించి అవి మరణించడానికి కారణం అవుతున్నారు. ఎటువంటి అర్హతలు లేని వ్యక్తులు జంతువులకు వైద్యం అందించడంతో వైద్యం వికటించి అనేక జంతువులు మృత్యువాత పడ్డాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెటర్నరీ నకిలీ డాక్టర్లను, అర్హత లేని వైద్యులుగా అవతారమెత్తిన నకిలీలను గుర్తించి ప్రభుత్వ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పేర్ని కుటుంబం పై చర్యలకు జాప్యం

**ఎస్పీ కి వినతి పత్రం అందించిన తెలుగుదేశం శ్రేణులు**

**మచిలిపట్నం డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం వైఎస్ఆర్సిపి పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులు పేర్ని నాని సతీమణి పేర్ని జయసుధ పేరు పై ఉన్న గోడౌన్ లో రేషన్ బియ్యం మాయం కేసులో అధికారులు జాప్యం చేస్తున్నారంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు వాపోతున్నారు. కృష్ణాజిల్లా సివిల్ సప్లై అధికారులు 4 వేల పై చిలుక బియ్యం బస్తాలు మాయం అవడానికి కారణం మాజీ మంత్రి పేర్ని నాని దంపతులు కారణమని అధికారులు మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన చర్యలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్ బియ్యం మాయం కేసులో నుండి బయటపడటానికి పేర్ని జయసుధ న్యాయస్థానంలో యాటిస్పెక్టరీ బెయిల్ పిటిషన్ వేశారని, అధికారులు త్వరగా పేర్ని జయసుధ పై రేషన్ బియ్యం మాయం కేసు పై జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐకి వినతి పత్రం అందించారు టిడిపి శ్రేణులు.ఈ




కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు ఇలియాస్ భాష, మహిళ నాయకురాలు పద్మ, నీరజ, తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ప్రచార కమిటీ కార్యదర్శి పివి ఫణి కుమార్, 14 డివిజన్ ఇంచార్జ్ అడపా రత్నాకర్, 8వ డివిజన్ ఇంచార్జ్, పదవ డివిజన్ ఇంచార్జ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను తదితరులు పాల్గొన్నారు.

## కర్రసాము నైపుణ్యంతో పథకం సాధించిన మచిలీపట్నం బాలిక

**మచిలిపట్నం డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**ఇటీవల నెల్లూరు జిల్లాలో ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన మొదటి జాతీయ కర్రసాము యుద్ధం, కళా ఛాంపియన్ షిప్ 2024 ఆటల్లో పాల్గొని తన ప్రత్యేక ప్రతిభను కనపరిచి రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంచి గుర్తింపును తెచ్చుకుంది. సబ్ జూనియర్ బాలికల విభాగంలో విశ్వనాథపల్లి శ్రావణి ( 14 ) రెండు బంగారు పతకాలు, ఒక కాంస్య పతాకాన్నిసాధించింది. కృష్ణాజిల్లా మచిలీపట్నం లేడీ యాంప్తిల్ ఉన్నత పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థిని విశ్వనాథపల్లి శ్రావణి వేగంగా కర్ర తిప్పుతూ వీక్షకులు కనురెప్ప వాల్చకుండా చేస్తుంది. చదువుతో పాటు కర్రసాములో ప్రతిభ కనపరుస్తున్నఈ బాలిక



జూడో, టైక్వాండో తదితర మార్షల్ ఆర్ట్స్ జాతీయ స్థాయి పోటీలలో సైతం పతకాలు సాధిస్తూ పలువురి ప్రశంసలు అందుకొంది. మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధి లోని 12 వ డివిజన్( జనశక్తి నగర్ ) లో మత్స్యకార సామాజికవర్గానికి చెందిన విశ్వనాథపల్లి శ్రావణి మధ్యతరగతి కుటుంబంలో జన్మించి మట్టిలో మాణిక్యం మాదిరిగా పలు క్రీడల్లో తళుక్కుమంటోంది. ఆ బాలిక తండ్రి విశ్వనాథపల్లి శరత్ కు ముగ్గురు ఆడపిల్లలు అందరిని శ్రద్ధగా చదివిస్తున్నారు. శ్రావణి ఆయనకు చిన్న కుమార్తె శరత్ పోర్టు రోడ్డులో పైలాన్ పార్కు సమీపంలో ఒక చిన్న బడ్డీకొట్టులో మొబైల్ రిపేర్ షాప్ నిర్వహిస్తూ కుటుంబ భారాన్ని భరిస్తూ పెద్ద కుమార్తె శ్రావణీను ప్రోత్సహిస్తుంటారు. తండ్రి నమ్మకాన్ని నిలబెడుతూ శ్రావణి ప్రతి ఆటలపోటీల్లో తన విశేష ప్రతిభను కనబరుస్తుంది. ఇటీవల నెల్లూరు జిల్లాలో ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన మొదటి జాతీయ కర్రసాము యుద్ధం, కళా ఛాంపియన్ షిప్ 2024 ఆటల్లో పాల్గొని తన ప్రత్యేక ప్రతిభను కనపరిచి గుర్తింపును తెచ్చుకుంది. సబ్ జూనియర్ బాలికల విభాగంలో విశ్వనాథపల్లి శ్రావణి రెండు బంగారు పతకాలు, ఒక కాంస్య పతాకాన్ని సాధించింది. కర్రసాము పట్ల ప్రస్తుతం బాలికలు,యువతుల్లో ఆసక్తి పెరుగుతోంది. ఆత్మరక్షణతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు కర్ర సాము దోహదపడుతుందని మరుగున పడిపోయిన ప్రాచీన యుద్ధకళను తిరిగి బతికించడానికి, భావితరాలకు ఆత్మరక్షణపై తర్ఫీదు ఇవ్వడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు ఎంతో దోహదపడుతుందని శ్రావణి కు కర్ర సాములో శిక్షణ ఇచ్చిన శ్రీ వెంకటేశ్వర అరవింద్ టైక్వాండో అకాడమీ కోచ్ తోట అరవింద్ పేర్కొన్నారు. ప్రభుత్వం విశ్వనాథపల్లి శ్రావణి వంటి బాలికను క్రీడాపరంగా మరింతగా ప్రోత్సహిస్తే, విశ్వనాథపల్లి శ్రావణి అంతర్జాతీయ స్థాయిలో మన ప్రాంత కీర్తిని వ్యాపింప చేస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.

## షెడ్యూల్ కులాల లోని ఉప కులాల ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించిన రాజీవ్ రంజన్ మిశ్రా.



**మచిలిపట్నం డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ శనివారం కృష్ణా జిల్లాలో పర్యటించింది. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ సమావేశ మందిరంలో ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు సంబంధించిన అంశంపై ఆయా కులాల ప్రతినిధులు, ప్రజలు, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాల నాయకుల నుంచి ఏక సభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా వినతులు, అభిప్రాయాలు, సూచనలను జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ, జిల్లా ఎస్పీ, ఆర్. గంగాధర్ రావు, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ షాహిద్ బాబు షేక్ ఇతర అధికారులతో కలసి స్వీకరించారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో మొత్తం 343 వినతులు, మెమోరాండాలను వివిధ షెడ్యూల్డ్ ఉప కులాల ప్రతినిధులు కమిషన్ కు అందజేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లా నలుమూలల నుంచి సుమారు మూడు వేలమందికి పైగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు ఎస్సీ ఉప కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, కులాల పునర్విభజనపై అందిన ఫిర్యాదులు, విజ్ఞప్తులను పూర్తిగా చర్చించి తదుపరి చర్యల నిమిత్తం కమిషన్ ప్రభుత్వానికి అందజేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ నందు అభిప్రాయాలు వినతులను సమర్పించేందుకు వచ్చే కుల సంఘాలు, ప్రజలకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా నమోదు చేసి టోకెన్ల జారీ చేయటం ద్వారా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ అధికారి కే స్వాతి, డి.ఎస్.పి ఎండి. అబ్దుల్ సుభాన్, సహాయ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## మండల తహశీల్దారు ఆధ్వర్యంలో గ్రామసభ



**కలువాయి డిశంబర్ 28 (వార్తాప్రభ)** కలువాయి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో భూసమస్యల శాశ్వత పరిష్కారానికి మండల రెవిన్యూ అధికారులు శనివారం గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు తమ సమస్యలను అర్జీల ద్వారా తహశీల్దారుకి తెలిపారు.రైతుల సమస్యలను త్వరలోనే పరిస్కరిస్తామని తహశీల్దారు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారి శ్యామ సుందర రాజ రీసర్వే డిటి మంజుల దేవి మండల సర్వేయర్ హజరత్ గ్రామ సర్వేయర్ కుద్దుస్ విఆర్ఓ కరుణాకర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## దళితుడైన ప్రభుత్వ ఉద్యోగి దాడి చేసి గాయపరిచిన వారిని వదలొద్దు

- డి ఓ పి జల్లా సుదర్శన్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలి
- టిడిపి నాయకుడు కళ్ళే నాగేశ్వరావు
- కడప జిల్లా మాజీ ఎమ్ పి పి వైసిపి నాయకుడు



**విజయవాడ డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**మాజీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జల్లా సుదర్శన్ రెడ్డి, ఎమ్ పి డి ఓ పై దాడి చేసి గాయపరచడం పట్ల జిల్లా పై కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి సీనియర్ నాయకుడు, న్యాయవాది కళ్ళే నాగేశ్వరరావు ప్రాసిక్యూషన్ ఆఫ్ డి ఓ పి బైరా రామకోటేశ్వరావుని శనివారం ఆయన కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రాసిక్యూషన్ వ్యవస్థను బలో ప్రయత్నం చేస్తూ అంచలంచలుగా ఎదిగి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ గా నియమించబడిన బైరాని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి దళితుడైన ఎమ్ డి పి ఓ మీద దాడి చేసిన వారిపై ఎస్ సి, ఎస్ టి,కేస్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బైరా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో తప్పు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని నాగేశ్వరరావుకి హామీ ఇచ్చారు.

## కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన వాలీబాల్ టోర్నమెంట్.



**మచిలిపట్నం డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం పద్మావతి కళాశాల గ్రౌండ్స్ లో శనివారం కొల్లు ఫౌండేషన్ చైర్మన్ కొల్లు నీలిమ, డైరెక్టర్ కొల్లు పునీత్ చంద్ర ఆధ్వర్యంలో మచిలీపట్నం నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మీడియాతో డైరెక్టర్ కొల్లు పునీత్ చంద్ర మాట్లాడుతూ, మచిలీపట్నం నియోజకవర్గం స్థాయిలో జరుగుతున్నటువంటి టోర్నమెంట్ కు 18 టీం హాజరయ్యాయని గెలిచిన టీమ్లకు జనవరి మూడు నాలుగు తేదీల్లో జరిగే యువ కెరటాలలో బహుమతి ప్రధానం జరుగుతుందని ఆడటానికి వచ్చిన ప్రతి ఒక్క టీంకు శుభాకాంక్షలు తెలిపారు.క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానిస్తాయని యువతీ, యువకులలో నేటి సమాజంలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి క్రీడలు ముఖ్యమైనవి అని అన్నారు. విద్యార్థులు ,యువకులు, మహిళలు క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. చిన్న ,పెద్ద అని తేడా లేకుండా క్రీడల్లో పాల్గొంటే శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం కలుగుతుందని, శరీరం వివిధ రోగాల బారిన పడకుండా ఉంటుందని అన్నారు. ఈ టోర్నమెంకు కార్పొరేటర్ సమతా కీర్తి, తెలుగు యువత అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంగం హైస్కూల్ నందు సౌత్ ఇండియన్ సైన్స్ ఫెస్టివల్



**సంగం, డిసెంబర్ 28 (వార్తాప్రభ)** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సౌత్ ఇండియన్ సైన్స్ ఫెస్టివల్ లో భాగంగా ప్రధానోపాధ్యాయుడు బుజ్జయ్య పాఠశాల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా జిల్లా సైన్స్ మ్యూజియం క్యూరేటర్ సుబ్రహ్మణ్యం పాల్గొని వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు పలు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ప్రయోగాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసక్తికరంగా తిలకించారు. విద్యార్థులు సృజనాత్మకత ఉట్టిపడేలా తన మేధస్సును పదునుపెట్టి ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జగన్ రెడ్డి నీ బాదుడు పాలనలో మన రాష్ట్రానికి 1,29,503 కోట్ల భారం

## ● తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఆనాడు రాష్ట్రానికి రూ 1,29,503 కొట్లు భారం పడిందని ఇది ఏ రకమైన బాదుడో జగన్మోహన్ రెడ్డి గాని ఆ పార్టీ నాయకులు చెప్పాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్.బేగ్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాజకీయంగా మిమ్మల్ని కనీసం ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా బాదినా మీకు బుద్ధి రాలేదన్నారు.మీ వైసీపీ ప్రభుత్వంలో 9 సార్లు కరెంటు చార్జీలు పెంచి, ప్రజల నుంచి ఐదేళ్లలో 32,000 కోట్లు ముక్కు పిండి వసూలు చేసి, పదవ సారి కూడా పెంచడానికి అనుమతులు తెచ్చుకున్న ప్రభుత్వంలో నువ్వు కూడా మంత్రిగా ఉండి ఏ మొఖం పెట్టుకొని నేడు ధర్నాలు చేస్తున్నావని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు ని కూడా బేగ్ సూటిగా ప్రశ్నించారు. రెండు నియోజకవర్గాలలోను నిన్ను తిరస్కరించినా ఏ అర్హత పెట్టుకొని ధర్నాలు చేద్దామనుకుంటున్నావని ఎద్దేవా చేశారు.గత మీ ప్రభుత్వంలో 2019 నుండి 2024 వరకు జరిగిన మీ రాక్షస పాలనలో ప్రజల పై 32,166 కోట్ల భారం మోపారన్నారు .అంతేకాకుండా మీ వలన విద్యుత్ సంస్థల పై 49,596 కోట్లు అప్పులు పెరిగాయన్నారు. మీ జగన్ రెడ్డి అవినీతి, అసమర్ధతతో 2019 నుండి 2024 వరకు జరిగినటువంటి నష్టం వి టి పి ఎస్, కృష్ణపట్నం థెర్మల్ ప్లాంట్ల జాప్యంతో జరిగిన నష్టం 12,818 కోట్లు కాదా అంటూ ప్రశ్నించారు.పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ జాప్యంతో కలిగిన నష్టం 4,737 కోట్లు,స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్లతో జరిగిన నష్టం 2,691 కోట్లు ,అలాగే ఏడాదికి 7000 మెగా వాట్ల సోలార్ పవర్ (సెకి) నష్టం 3 కోట్ల 85 లక్షలు,దీని నిమిత్తం అప్పుల పై పడిన వడ్డీ భారం 10,892 కోట్లు అని ఆనాటి వైసీపీ పాలకుల చిట్టాని విప్పారు. అలాగే-ఏపీ డిస్కంలు, ఏ పి పి డి సి ఎల్ నిర్వహణ వైఫల్యాలతో నష్టం 9,618 కోట్లు అని ఏపీ జెనకో ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గించడం వల్ల వాటిల్లిన నష్టం 3,135 కోట్లని అన్నారు ఈ రకంగా గత ప్రభుత్వంలో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను మీరు ప్రజల పై మోపిన భారం 1,29,503 కోట్లని బేగ్ లెక్కలు చెప్పారు.కనుక ఇకనైనా మీ బాదుడు గొప్పలు కట్టిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించకుండా, బుద్ధిగా ప్రవర్తించాలని ఎమ్ ఎస్ బేగ్ హెచ్చరించారు.

# ఉద్యోగ అవకాశాల ద్వారా యువతకు బంగారు భవిష్యత్తు.

● ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నదే లక్ష్యం. ● జాబ్ మేళా ద్వారా జిల్లాలో లక్ష మంది యువతకు ఉద్యోగ అవకాశాలు. ● ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ.






**విజయవాడ,డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉద్యోగం పొందడంతో పాటు మరొకరికి ఉద్యోగ అవకాశం కల్పించే స్థాయికి యువత ఎదగాలని ప్రముఖ కంపెనీల సహకారంతో జాబ్ మేళాను నిర్వహించి జిల్లాలో లక్ష మంది నిరోద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.వికసిత్ భారత్ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా శనివారం విజయవాడ పీబీ సిద్దార్ధ పబ్లిక్ స్కూల్ నందు నిర్వహించిన మెగా జాబ్ మేళాను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసన సభ్యులు గద్దె రామ్మోహన్, బోండా ఉమా మహేశ్వరరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించాలానే లక్ష్యంతో వికసిత్ భారత్ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో వెనుకబడిన మన రాష్ట్రానికి ముందు చూపు కలిగిన ముఖ్యమంత్రి ఉండడం అదృష్టమన్నారు. గతంలో విజన్ 2020 అంటే కొందరికి నమ్మకం కలగలేదని హైదరాబాద్ నగరాన్ని ఐటీ రంగం ద్వారా ఎంతో అభివృద్ధి చేసి లక్షాలాదిమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. విభజన అనంతరం ఏర్పడిన మన రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలు నిరుద్యోగ యువత నిర్వీర్యంగా మారారన్నారు. ఈ తరుణంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా పదవీ భాధ్యతలు చేపట్టి టీసీఎస్, రిలయన్స్, గూగుల్, జిందాల్ వంటి మల్టీ నేషనల్ కంపెనీలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకున్నారన్నారు. రాబోయే కాలంలో అమరావతి సర్వీస్ సెక్టార్ గా రూపాంతరం చెందబోతుందన్నారు. రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి చేసి ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గం కేంద్రంలో జాబ్ మేళాలు నిర్వహిస్తామని యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దెందుకు జనవరి 5వ తేదిన ఎంఎస్ఎంఈ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ నిరుద్యోగ యువత వారికి ఎదురయ్యే ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకున్నప్పుడే జీవితంలో స్థిరపడగలుగుతారన్నారు. యువత తనున్నచోటే ఉద్యోగం పొందాలనే అపోహను విడనాడి అవకాశాలు ఉన్న చోటకే వెళ్ళి పని చేయగలనన్న మనో ధైర్యాన్ని పెంచుకోవాలన్నారు. జీవితంలో ఎదగాలంటే తాను ఎంచుకున్న కంఫర్ట్ జోన్ను విడనాడాల్సిన అవసరం ఉందన్నారు. యువత అభివృద్ధి చెందడం ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూసే యువత వికసిత్ భారత్ మెగా జాబ్ మేళాను మంచి అవకాశంగా తీసుకోవాలన్నారు. మూడు వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అనూహ్యంగా నిరుద్యోగ యువత జాబ్ మేళాకు తరలిరావడం జరిగిందన్నారు. విప్రో, టాటా, పెనాసోనిక్, టెక్ మహేంద్ర, ఫస్ట్ సోర్స్, ఇసుజు, స్మార్ట్ బ్రైన్స్, వరుణ్ మోటార్స్, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంకు వంటి అనేక కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకురావడం అభినందనీయమన్నారు. త్వరలో జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, తిరువూరులలో మెగా జాబ్ మేళాను నిర్వహించడం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న ఐదు సంవత్సరాలలో 25 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించి పేదరికాన్ని నిర్మూలించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారన్నారు. పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ లు జిల్లాలో మెగా జాబ్ మేళాలను నిర్వహించి రాబోయే రోజులలో 20 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. పదవ తరగతి నుండి గ్రాడ్యుయేషన్ వరకు చదివిన ప్రతి ఒక్కరికి జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశం లభిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని గద్దె రామ్మోహన్ తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు బోండా ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ చిన్న చిన్న ఇబ్బందులను అధిగమించి పట్టుదలతో పనిచేస్తే ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారన్నారు. జీవితంలో ఏదైనా సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకుని చిరుద్యోగిగా ప్రస్థానాన్ని మొదలు పెట్టి పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుని ఆర్థికంగా స్థిరపడేందుకు యువత కృషి చేయాలన్నారు. ప్రముఖ కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పించడం గొప్ప విషయమని యువతకు ఇదొక మంచి అవకాశమన్నారు. రానున్న రోజుల్లో అనేక మల్టీ నేషనల్ కంపెనీలు మన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించనున్న తరుణంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని బోండా ఉమా మహేశ్వరరావు తెలిపారు. వికసిత్ భారత్ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో ఆర్డీవో కావూరి చైతన్య, డీఆర్డీఏ పీడీ కె. శ్రీనివాసరావు, కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, పొట్లూరి సాయి బాబా, ముమ్మనేని ప్రసాద్, జాస్తి సాంబశివరావు, దేవినేని అపర్ణ, టెక్ మహేంద్ర ప్రతినిధి లింగరాజు, స్పాన్ స్పేస్ టెక్నాలజీ ప్రతినిధి లక్ష్మి వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ పరిధిలో మౌలిక వసతులు పై దృష్టి.-ఎంపీ బాలశౌరి



**మచిలిపట్నం డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ పాత్రికేయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ మచిలీపట్నం అభివృద్ధి ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు కేంద్ర ప్రభుత్వ నిధులతో మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని అనేక గ్రామాల్లో త్రాగునీరు మౌలిక వసతుల కల్పన రహదారులు ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మచిలీపట్నంలో ఇండస్ట్రియల్ ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో క్యాపిటల్ పోర్టు సిటీగా తీర్చిదిద్దుతామన్నారు వ్యవసాయ రంగానికి సాగునీటి కొరకు ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు జమిలి ఎన్నికల కమిటీలో మంగళగిరి ఎయిమ్స్ వైద్యశాల కమిటీలో ఆయనకు స్థానం కల్పించినందుకు జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కు ధన్యవాదాలు తెలిపారు మచిలీపట్నం పార్లమెంట్ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో మంత్రి కొల్లు రవీంద్ర భాగస్వామ్యంతో మచిలీపట్నం అభివృద్ధికి శ్రీకారం చుడతామన్నారు

## ఎస్పై రాజేష్ ఆధ్వర్యంలో సాంఘిక రుగ్మతల నియంత్రణ పై అవగాహన



**సంగం, డిసెంబర్ 28 (వార్తాప్రభ):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండలం గాంధీ జన సంఘం జడ్పీ హైస్కూల్లో సైబర్ నేరాలు, సాంఘిక రుగ్మతల నియంత్రణ పై ఎస్పై రాజేష్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై వారికి అవగాహన కల్పించారు. అదేవిధంగా ఈ మధ్య జరుగుతున్న మోసాల్లో లోన్ యాప్స్ ఒకటి అని ఆన్లైన్ లోన్లు, లోన్ యాప్స్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవిన్యూ రికార్డులలో తప్పులను సరి చేసుకునే అవకాశం

. మార్కెట్ యాడ్ మాజీ ఛైర్మన్ గోప్ సత్యనారాయణ




**మచిలిపట్నం డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మండలం ,పెదపట్నం పంచాయితీలో కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు (మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ ) గోపు సత్యనారాయణ , క్లస్టర్ ఇంచార్జి లంకె శేషగిరి ,మండల సర్వేయర్ రాజాబాబు ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్,మీనవల్లి నాగేశ్వరరావుల అధ్యక్షతన 17వ రోజు మీ భూమి మీ హక్కు రెవిన్యూ సదస్సు నిర్వహించారు . ఈ సదస్సులో పలు రకాల రెవిన్యూ సమస్యలకు భూమి కొనుగోలు, దాన విక్రయము, భాగ పంపిణీలు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవెన్యూ రికార్డులలో పేరు నమోదు చేసుకోవచ్చుని, పట్టాదారుడు మరణించిన ఎడల మృతుడికి చెందిన వారసులు రెవెన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేసుకొవచ్చుని ,వారసత్వపు ఆస్తిని భాగ పరిష్కారము ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవిన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేసుకొనుట, రెవిన్యూ రికార్డులలో పట్టాదారు పేరు తప్పులు ఉన్న వాటిని సరి చేసుకొనుటకు పలు రకాల సమస్యలు పంచాయతీ కార్యాలయం సచివాలయాలలో పరిష్కరించుకోవచ్చుని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేబోయిన సత్యనారాయణ ,గడిదేసి రవి ,యర్రంశెట్టి నాని ,కొక్కిలిగడ్డ యేసు ,దాసి విజయ్ కుమార్ , బసవాని ఏడుకొండలు ,రెవిన్యూ , సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పట్టణ సర్కిల్ పోలీస్ స్టేషన్లో నందిగామ ఏసీపి తిలక్ వార్షిక తనిఖీలు




**జగ్గయ్యపేట డిసెంబర్ 28 (వార్తప్రభ)**పట్టణ సర్కిల్ పోలీస్ స్టేషన్లో నందిగామ ఏసీపి తిలక్ వార్షిక తనిఖీలు నిర్వహించారు. వార్షిక తనికిలలో భాగంగా పలు రికార్డులను పరిశీలించారు సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూహెల్మెట్ లేకుండా ప్రయాణించే వాహనదారులకు చలానాలు విధిస్తూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పిస్తూ బకాయిలు ఉన్న చలాన కట్టించుకోవడం కట్టించుకోవడం జరుగుతుందన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీల వారు థర్డ్ పార్టీ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా వాహనదారులకు మరియు ప్రమాదం జరిగిన వారికి ఇన్సూరెన్స్ క్లెయిమ్ అయ్యే విధంగా చూస్తున్నామన్నారు. ఉచిత ఇసుకను ఏపీలో మాత్రమే వినియోగించుకునే విధంగా చూస్తూ పక్క రాష్ట్రాలకు తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.బార్ షాపుల వద్ద మందును తీసుకొని చుట్టుపక్కల నివాస గృహాలకు దగ్గర ప్రాంతాల్లో మందుబాబులు మందులు తాగుతూ చుట్టుపక్కల వారికి అసౌకర్యాలు కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని వివరించారు.గంజాయి పై ఉక్కు పాదం మోపుతామని తెలిపారు ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారించామని అన్నారుప్రజలు కూడా ట్రాఫిక్ వారికి సహకరించాలని కోరారు సంక్రాంతికి కోడి పందాలు జరగకుండా చూస్తామని నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.



# బందుల దొడ్డి ఆక్రమణను నిలువరించండి - కర్లపాటి

**జగ్గయ్యపేట డిసెంబర్ 28 (వార్తప్రభ)**పట్టణ పరిధిలోని బందుల దొడ్డి ఆక్రమణను నిలువరించాలని సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ ను ఇమెయిల్ ద్వారా కోరినట్లు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీకి గణనీయమైన ఆదాయాన్ని సమకూరుస్తూ, వీధులలో విచ్చలవిడిగా తిరిగే పశువులకు సౌకర్యంగా ఉన్న బందుల దొడ్డినీ అన్యాకాంతం కాకుండా చూడవలసిందిగా కలెక్టర్ ని కోరినట్లు ఆయన తెలిపారు. అక్రమనను ఉపేక్షించటం పారదర్శక, జవాబుదారి పాలన సూత్రాలకు విరుద్ధమని అన్నారు. స్థానిక ప్రభుత్వాలపై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోతారని పేర్కొన్నారు..

## అభివృద్ధి సంక్షేమమే ఎన్డీయే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి**





**విజయవాడ డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. 48వ డివిజన్ ఆళ్ల నాగయ్య వీధిలో రూ 31 లక్షల 95 వేలతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు.49 వ డివిజన్ పరిధిలో వీరయ్య వీధి కొండ ప్రాంతం లో రూ 37 లక్షల 57 వేలతో రిటైనింగ్ వాల్ పనులు, నన్నే సాహెబ్ వీధిలో రూ 19. 95 వేలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ ను అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటామని అందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పురపాల శాఖ మంత్రి నారాయణ పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. అభివృద్ధి పనులు పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, కార్పొరేటర్లు బుల్లా విజయ్, అత్తులూరి ఆదిలక్ష్మి పెదబాబు, మరుపిళ్ళ రాజేష్, మహాదేవు అప్పాజీరావు, ఉమ్మడి వెంకటేశ్వరరావు, (చంటి)మైలవరపు దుర్గారావు, అర్షద్, బడుగు వెంకన్న, పల్లె పోగు ప్రసాద్, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

## బాగా చదువుకోండి..ఉన్నతంగా ఎదగండి -ఎమ్ ఎన్ ఆర్




**రెడ్డిగూడెం డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి):**విద్య మన జీవితానికి బలమైన అస్త్రం అని జ్ఞానం వల్లే మన ఎదుగుదల సాధ్యమవుతుందని రెడ్డిగూడెం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు.విద్యతో మీ జీవితాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దుకోండి, మీ కుటుంబానికి మరియు సమాజానికి గౌరవాన్ని తెచ్చి పెట్టండి. అన్నారు. నాగేశ్వర రెడ్డి... స్థానిక గీతాంజలి స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీలో పాల్గొన్నారు.ఎమ్ ఎన్ ఆర్ మాట్లాడుతూఎమ్ ఎన్ ఆర్ ఫౌండేషన్విద్యార్థుల ఆశయాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందనీ విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం అంకితభావంతో పని చేస్తున్నామని విద్యార్థుల విజయానికి మద్దతుగా మా ఫౌండేషన్ నిలుస్తోందని మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. కష్టపడండి, విజయాన్ని సాధించండి. అంటూ విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి యుటిఎఫ్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బిరెడ్డిగూడెంలో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం,



**రెడ్డిగూడెం డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి):**రెడ్డిగూడెంలో సిమెంట్ రోడ్డు పనులను మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరై ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాల అమలులో భాగంగా రోడ్డు నిర్మాణం గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందని నాగేశ్వరరెడ్డి తెలిపారు. రెడ్డిగూడెం మండలంలో, రెడ్డిగూడెంలో సిమెంట్ రోడ్లను శాంక్షన్ చేయించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో టీడీపి నాయకులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, చాట్ల చందా మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 31నే పింఛన్ల పంపిణీ

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 28 (వార్తా ప్రభ ప్రతినిధి):** జనవరి 1న పంపిణీ చేయాల్సిన పింఛన్లను ఒక రోజు ముందుగానే అంటే ఈ నెల 31న ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో సునత శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఆయా గ్రామ పంచాయతీల్లో ఈ నెల 31న ఉదయం 5 గంటల నుంచి పింఛన్ల పంపిణీ ప్రారంభమవుతుందని తెలిపారు.

## భైరవానితిప్ప ప్రాజెక్టు ఆయకట్టు సమావేశం

**రాయదుర్గం:డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)** బీటీపీ ఆయకట్టు పరిధి రైతులు, బ్రహ్మసముద్రం, గుమ్మఘట్ట మండలం రైతులు, బీటీపీ సాగునీటి సంఘం సభ్యులు, కూటమి నేతలు, ప్రజలతో శనివారం భైరవనితిప్ప ప్రాజెక్టు ఆయకట్టు సమావేశం నిర్వహించారు.

# తెలుగు భాష కీర్తి పతాకాన్ని ఎగుర వేసేలా సభలు నిర్వహిస్తున్న అందరికీ తెలుగు బిడ్డగా నా కృతజ్ఞతలు

**● సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకట రమణ**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగు భాష కీర్తి పతాకాన్ని ఎగర వేసేలాగా సభలు నిర్వహిస్తున్న అందరికీ తెలుగు బిడ్డలా కృతజ్ఞతలని సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకట రమణ అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కే బి ఎన్ కళాశాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణంలో నిర్వహిస్తున్న 6 వ,ప్రపంచ తెలుగు రచయితల మహా సభలను శనివారం ఉదయం ఆయన చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యం, వైభవం గురించి అనర్గళంగా మాట్లాడారు.తెలుగు జాతి అంటే మదరాసీలు కాదని తెలుగు రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణాలు విడిచారని గుర్తు చేశారు.తెలుగు భాష పరిరక్షణ కోసం రామోజీరావు ఎంతో కృషి చేశారన్నారు.వంద బిలియన్ల మన తెలుగు భాషను మాట్లాడుతుంటారనితెలుగు ఉనికి అతి ప్రాచీన భాషగా గుర్తింపు పొందిందిపురాణాలు, ఇతిహాసాలు దాటి ప్రజల భాషగా తెలుగు భాష మారిందన్నారు.ఒక సంగీతం తరహాలో అందమైన భాష తెలుగు భాష వ్యాపార, రాజకీయ ప్రయోజనాలతో తెలుగు భాషను అణగ దొక్కారని ఆవేదన వ్యక్తంచేశారు.తగినంత గుర్తింపు కూడా భాషకు దక్కలేదువాడుక భాష లో మనం ఇంకా ప్రజలకు దగ్గర కాలేదు తెలుగు భాష వృద్ధి పై మన ప్రభుత్వాలు దృష్టి పెట్టింది లేదన్నారు.కొన్ని దేశాల్లో వారి మాతృభాషలో విద్యాబోధన చేసి అద్భుతాలు సాధించారనివారి సాంకేతికతను, విజయాలను వారి భాషలోనే రాసుకున్నాయన్నారు.భవిష్యత్తు తరాలకు మాతృభాష పై ఒక గౌరవం కలిగించాలని ఎన్ వి రమణ పిలుపునిచ్చారు.ఆ తరహాలో మన తెలుగు భాష కు ప్రాధాన్యత ఇవ్వలేదనిపర భాషను నేర్చుకోండి... వ్యామోహం పెంచుకోకండని హితవు పలికారు. నా సంస్కృతి నాశనం కాకుండా చూడాలని గాంధీజీ చెప్పేవారని మాతృభాష లో విద్య ను అభ్యసించి చాలా మంది ఉన్నత స్థితికి చేరారన్నారు.పెట్టుబడిదారులు ఇంగ్లీషు భాష ఉంటేనే ఉద్యోగాలు అనే పరిస్థితి కల్పించారని ఆరోపించారు.తెలుగు భాష లోచదివి... దేశ విదేశాల్లో రాణిస్తున్న వారు ఎందరో వున్నారు.ప్రజా బాహుళ్యంలో మాతృభాష లోనే అన్ని నిర్ణయాలు ఉండాలిప్రభుత్వాలు కూడా తెలుగు భాషలోనే ఆదేశాల కాపీలుఇచ్చే ఆలోచన చేయాలని ఆయన చూసించారు.తెలుగు భాష వైభవం వల్లే తెలుగు రాష్ట్రాలకు కీర్తి ఉంటుంది మన ఆచార, వ్యవహారాలు సక్రమంగా అమలు చేయాలి. అభివృద్ధి తో పాటు భాషా సంస్కృతిని అలవాటు చేసుకోవాలి. మాతృభాష పై మమకారం ఉన్న వారి వల్లే మన భాషకు గౌరవం దక్కుతుందన్నారు.యన్టీఆర్ వంటి వారి వల్ల మన భాషకు, మన తెలుగు వాళ్లకు గౌరవం పెరిగిందన్నారు.మానవ బంధాలతో కుడిన రచనలే కలకాలం ప్రజల్లో నిలుస్తాయనికన్యాశుల్కం వంటి రచనలే ఇందుకు ఉదాహరణ అన్నారు.ప్రభుత్వం ఇచ్చే అవార్డులు కన్నా... సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న.తెలుగు భాషను పరిపుష్టం చేయాలనే అలోచన పై ప్రభుత్వం సానుకులంగా స్పందించాలని ఎన్ వి రమణ అన్నారు.పత్రికలు, టివి ఛానళ్లు కూడా తెలుగు భాష అభివృద్ధి కోసం పాటుపడాలనిలేదంటే భవిష్యత్తు లో తెలుగు పేపర్లు, ఛానళ్లు చూసే పరిస్థితి ఉండదన్నారు.తమిళనాడు లో అక్కడ భాషాభివృద్ధి కి ఎన్నో చర్యలు తీసుకుంటున్నారుఆ తరహాలో మన దగ్గర పాలకులు స్పందించడం లేదు అక్కడ ఉన్న ఐక్యత, మన దగ్గర లేదనేది వాస్తవమన్నారు.కవులు, భాషాభిమానులు ను చూసి ప్రభుత్వాలు భయ పడవు ప్రజలను కూడా తెలుగు భాషోద్యమంలో భాగస్వామ్యం చేయాలి ప్రజల మద్దతుతో మన ప్రభుత్వం ఏర్పడుతుందితెలుగు భాషకు మద్దతు ఇచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పచండన్నారు.అప్పుడే మన భాష అభివృద్ధి , వైభవం తప్పకుండా సాకారం అవుతుందని ఆయన తెలిపారు. ఈ సభకు గౌరవ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. పద్మభూషణ్ పురస్కార గ్రహీత ఆచార్య యార్ల గడ్డ లక్ష్మీ ప్రసాద్ స్వాగత ప్రసంగం చేశారు. మహా సభల ప్రచురణ ""మార్పు"" గ్రంధాన్ని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి చేతులు మీదుగా ఆవిష్కరించారు.

## గోపికా గీతం
(తిరుప్పావై)



**ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

**పదమూడవ పాశురం:**

"పుళ్ళిన్ వాయ్ కీణ్డానై పొల్లావరక్కనై
క్కిళ్ళి క్కళైందానై క్కీర్తిమై పాడిప్పోయ్
ప్పిళ్ళైగళెల్లారుమ్ పావైక్కళమ్ బుక్కార్
వెళ్ళి యెళున్దు వియాళ ముఅజ్ఞిత్తు
పుళ్ళుమ్ శిలుంబినకాణ్, పోదరిక్కణ్ణినాయ్
కుళ్ళక్కుళిరక్కుడైన్దు నీరాడాదే
పళ్ళిక్కి డత్తియోపావాయ్ ! నీ నన్నాళాల్
కళ్ళమ్ తవిర్ న్దు కలన్దేలో రెమ్బావాయ్."

**వివరణ:** ఓ గొల్ల గోపికా! శ్రీకృష్ణుడు తన శక్తితో బాకాసురుని నోటిని చీల్చి, దుష్టులను సంహరించినవాడు.అంతే కాదు, రామచంద్రుడు రావణుడి పది తలలను నాశనం చేసి, ధర్మాన్ని స్థాపించాడు.ఈ మహనీయుల గుణాలను స్మరిస్తూ, వారి కీర్తిని గానం చేస్తూ మేమందరం స్నానానికి బయలుదేరుతున్నాము.అయితే నీవు ఇంకా లేవలేదు.ప్రకృతి ప్రకాశిస్తూ ఉదయాన్ని ఆహ్వానిస్తున్నది.
శుక్రుడు ఉదయించగా, బృహస్పతి అస్తమించిపోయాడు.పక్షులు ఆకాశంలో ఎగిరిపోతూ, ఆహారాన్వేషణలో నిమగ్నమయ్యాయి.తామర కంటి సౌందర్యంతో తళుకులీనే యాదవకన్నీ!ఇకనైనా నిద్రలేవు.నీ కంటి అందానికి మోహితుడైన శ్రీకృష్ణుడు తానే నీవద్దకు రాకపోవచ్చు.అందువల్ల మాతో కలిసి, ఆ చల్లటి నీటిలో స్నానమాడి, వ్రతాన్ని ఆచరించడానికి రమ్ము.ఇది మన వ్రతానికి శ్రేష్ఠమైన సమయం.నీ కపట నిద్రను విడిచి మేల్కొని, మాతో చేరి ఆ దివ్య అనుభూతిని పొందు.

**సందేశం:** ఈ పాశురం భక్తులకు ఆధ్యాత్మిక స్నానానికి ఆహ్వానం ఇస్తుంది. 1. ప్రకృతిలోని దైవ స్వరూపం మనకు ఆధ్యాత్మికతకు పునాది. 2. దివ్య గుణగానంతో, మానసిక మరియు ఆధ్యాత్మిక శాంతిని పొందగలమని విశ్వాసం. 3. కపటాలనూ, అలసత్వాన్ని విడిచి, సమష్టి ధ్యానంలో భాగస్వాములు కావడం జీవన సార్థకత. ఓ గొల్ల గోపికలారా!ఇంకా ఆలస్యం చేయక, ఆ దివ్య సేవలో మమేకమవుదాం.శ్రీకృష్ణుని స్మరణతో, పరమానందాన్ని అనుభవిద్దాం!

**ఆండాళ్ తిరువడిగలే శరణం**

రచయిత - వై.ఎస్. యాదవ్,
చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

# వీర బాలల దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుజనా చౌదరి





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బాబా జొరావర్ సింగ్, బాబా ఫతేసింగ్ ల అసమాన సాహసాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి విద్యార్థులకు సూచించారు. వీర్ బాల్ దివాస్ కార్యక్రమంలో భాగంగా కొత్తపేట హిందూ హైస్కూల్ ఆవరణలో శనివారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నమ్మిన సిద్ధాంతం కోసం ధర్మం, విశ్వాసం, నియమాలపై దృఢంగా ఉన్న బాబా జోరావర్ సింగ్, బాబా ఫతేసింగ్ ల బలిదానం నేటి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు.1907 లో మొగల్ పాలకులు మతం మారాలంటూ వారిని అనేక ఇబ్బందులు పెట్టిన కుడా వారి మతం యొక్క గౌరవాన్ని కాపాడటానికి ఆదర్శాల కోసం నిలబడి చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన వారి త్యాగాలను స్మరించుకోవాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ డిసెంబర్ 26ను వీర్ బాల్ దివస్ గా ప్రకటించారని తెలిపారు. దేశం కోసం, ధర్మం కోసం ప్రాణ త్యాగాలు చేసినటువంటి వీర గాథలు విద్యార్థులకు తెలియజేయాలన్నారు. నేటి విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే సుజనా సూచించారు కార్యక్రమంలో హిందూ హైస్కూల్ ప్రిన్సిపల్ కె శ్రీనివాసరావు, ఎం ఎస్ ఆర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపల్ పి శ్యామల, ప్రెసిడెంట్ మద్ది సుబ్బారావు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గోనుగుంట్ల రామారావు, విజయ్ కుమార్, బ్రహ్మేశ్వరరావు, గురు గోభింద్ సింగ్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్విందర్ సింగ్, కులదీప్ కౌర్ కూటమి నేతలు అడ్డూరి శ్రీరామ్, ఉమ్మడి వెంకటేశ్వరరావు, వక్కలగడ్డ భాస్కరరావు, బోగవల్లి శ్రీధర్, పైలా సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# చేజర్ల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**● ప్రాపర్టీ రికవరీలపై దృష్టి సారించాలి ● నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్.**





**చేజర్ల డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**దొంగతనాల కేసులో బాధితుల ప్రాపర్టీ రికవరీలపై దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ సిబ్బందికి సూచించారు. శనివారం సాయంత్రం ఆయన సంగం సర్కిల్ పరిధిలోని చేజర్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన చేజర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మ్యాప్ క్రైమ్ చార్ట్ గ్రేవ్ కేసుల రికార్డులను పరిశీలించి మండల పరిధిలో వివాదాలు ప్రముఖ పండగలు తదితర విషయాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమానాస్పద మరణాలు మహిళా సంబంధిత కుటుంబ తగాదాలు మిస్సింగ్ కేసులలో వెంటనే స్పందించాలని తెలియజేస్తూ పోలీస్ సిబ్బంది అధికారుల సంక్షేమం సమస్యలపై ఆరా తీశారు. స్కూల్స్ కళాశాలలో విద్యార్థులకు ప్రజలకు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఎస్పీకి సిబ్బంది వందనం చేశారు.ఆయన వెంట ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్ సంఘం సీఐ వేమారెడ్డి చేజర్ల మండల ఎస్సై తిరుమల రావు సిబ్బంది ఉన్నారు.

# వినియోగదారుల సంక్షేమమే లక్ష్యంగా గోదావరి-కృష్ణా కో-ఆపరేటివ్ సొసైటీ




**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 28(వార్తా ప్రభ ప్రతినిధి):–** వినియోగదారుల సంక్షేమమే లక్ష్యంగా గోదావరి కృష్ణా కో–ఆపరేటివ్ సొసైటీ పనిచేస్తుందని ఇబ్రహీంపట్నం బ్రాంచ్ మేనేజర్ సాంబశివరావు తెలిపారు.కృష్ణా కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపుపొందిన సంస్థ తమ వినియోగదారుల మ ద్వారా మనలను పొందుతుందని అన్నారు. డిపాజిటర్లకు అత్యధిక వడ్డీ క్రింద 12% మరియు 12.75% అందిస్తున్న సందర్భంగా ఇబ్రహీంపట్నం బ్రాంచి ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ చిన్న మరియు మధ్య తరహా వ్యాపారులకు తక్కువ వడ్డీతో ఋణాలు అందించటమే లక్ష్యంగా సంస్థను స్థాపించినట్లు తెలిపారు.సంస్థ బంగారముపై ఋణాలు , మోర్టిగేజ్ ఋణాలతో పాటు లాకర్ సదుపాయం అందిస్తున్నామని, చిన్న మరియు మధ్యతరహా వ్యాపారులు కాల్ మనీ బారిన పడకుండా తమ ఆర్థిక పరిస్థితి ఎదుగుదలకు కృష్ణ గోదావరి కోపరేటివ్ సొసైటీ ద్వారా రుణాలు పొందవచ్చని తెలిపారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో వీరివి 12 బ్రాంచిలతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థ త్వరలో అన్ని మండలాల్లో తమ బ్రాంచీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నడిరోడ్డు అడ్డంగా మాన్యువల్ నిర్మాణం

- రోడ్డు మధ్యలో 3 అడుగుల ఎత్తు మ్యాన్ హెూల్ దిమ్మె.. తరచూ ప్రమాదాలు
- ఎన్టీటీపీఎస్ అధికారుల నిర్వాకం
- మ్యాన్ హెూల్ దిమ్మెను వెంటనే తొలగించాలి: మున్సిపల్ ఏఈ



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 28 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇబ్రహీంపట్నం రైతు బజార్ వెనుక, ఆర్ సీఎం స్కూల్ రోడ్డు మధ్యలో ఎన్టీటీపీఎస్ అధికారులు కాంక్రీట్ పోసి రాకపోకలను నిర్బంధించే విధంగా చేసిన అరాచకాన్ని స్థానికులు శనివారం అడ్డుకున్నారు. వివరాల ప్రకారం ఎన్టీటీపీఎస్ సీ కాలనీ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ రైతు బజారు వెనుక కాలనీలో నుంచి వెళుతోంది. ఈ డ్రెయినేజీ మ్యాన్ హెూల్ ను గతంలో ఎన్టీటీపీఎస్ అధికారులు రోడ్డు మధ్యలో రెండు అడుగుల ఎత్తులో నిర్మించి మూత ఏర్పాటు చేశారు. ఈ మ్యాన్ హెూల్ అడ్డంగా ఉండటం వల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో మ్యాన్ హెూల్ కనిపించక ఢీకొని గాయాలపాలవుతున్నారు. ఇటీవల ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదానికి గురై కోమాలోకి వెళ్లిన పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలోనే శనివారం ఎన్టీటీపీఎస్ అధికారులు ఈ మ్యాన్ హెూల్ వద్ద మిక్సర్ ద్వారా తెచ్చిన కాంక్రీట్ ను రోడ్డు మధ్యలో పోశారు. దీంతో రోడ్డు మొత్తం కాంక్రీట్ తో నిండిపోయి రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. రాకపోకలను నిర్బంధించే విధంగా ఎన్టీటీపీఎస్ అధికారులు కాంక్రీట్ పోసిన తీరును స్థానికులు వ్యతిరేకించి ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ రహదారిపై అనుమతి లేకుండా కాంక్రీట్ పోసి రహదారిని స్తంభింపచేసిన ఎన్టీటీపీఎస్ అధికారుల తీరును మీడియా ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆమె మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ మోసిమ్ ను సంఘటనా స్థలానికి పంపారు. ఆమె పరిశీలించి రహదారి మధ్యలో పోసిన కాంక్రీట్ ను, అలాగే ఎత్తుగా ఉన్న మ్యాన్ హెూల్ దిమ్మెను వెంటనే తొలగించి రోడ్డు లెవెల్ లో ఏర్పాటు చేసుకోవాలని ఎన్టీటీపీఎస్ సిబ్బందికి ఒకరోజు గడువు ఇచ్చారు. కాగా ఎన్టీటీపీఎస్ అధికారులు, సిబ్బంది రోడ్డు మధ్యలో పోసిన కాంక్రీట్ ను తొలగించకుండా జారుకోవడంతో స్థానికులే కాంక్రీట్ ను తొలగించారు. మున్సిపల్ ఏఈ ఇచ్చిన గడువులోగా మ్యాన్ హెూల్ దిమ్మెను తొలగించకపోతే తామే తొలగిస్తామని స్థానికులు హెచ్చరించారు.

# జూపూడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మృతి



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 28(వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల జూపూడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గౌరినేని వెంకటేశ్వరరావు(86) ఆయన నివాస గృహంలో శనివారం మృతి చెందారు. కొంతకాలం ఆయన వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. కాంగ్రెస్ నాయకునిగా మండలంలో కీలక పాత్ర పోషించారు. 1970 నుంచి 1981 వరకు గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికై సేవలందించారు. ఆయన హయాంలోని గ్రామంలో వీధి దీపాలు పాఠశాల భవనాల నిర్మాణాలు చర్చి నిర్మాణాలు చేపట్టారు. గ్రామ అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయనకు భార్య ముగ్గురు కుమారులు కుమార్తె ఉన్నారు. ఆయన కుమారుడు గౌరీ నేని గాంధీ గ్రామ టిడిపి నాయకులుగా కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వామపక్ష పార్టీ నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**ఆసిఫాబాద్ డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తహసిల్దార్ కిరణ్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం పనులలో పెండింగ్ ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సాధించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇండ్లలో విద్యుత్, త్రాగునీటి వసతి పనులను వేగవంతం చేయాలని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం అందిన దరఖాస్తులకు సంబంధించి దరఖాస్తుదారుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, అర్హులైన నిరుపేదలకు లబ్ధి చేకూరే విధంగా అధికారులు వివరాల నమోదులో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయితీ కార్యదర్శి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పోలీస్ స్టేషన్కు ఒక డ్రోన్ కెమెరా - ఏసిపి తిలక్

**జగ్గయ్యపేట డిసెంబర్ 28 (వార్తప్రభ)**ఎన్టీఆర్ జిల్లా సిపి వారి ఆదేశానుసారం క్లౌడ్ పెట్రోల్ అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్కు ఒక డ్రోన్ కెమెరాను ఏర్పాటు చేశారని నందిగామ ఏసిపి తిలక్ తెలియజేశారు. డ్రోన్ కెమెరాను ఆపరేట్ చేయుటకు ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఒక మహిళ కానిస్టేబుల్ను మరియు ఒక కానిస్టేబుల్ ను ఏర్పాటు చేసి వారికి ట్రైనింగ్ కూడా ఇవ్వటం జరిగిందని తెలిపారు. నందిగామ సబ్ డివిజన్లోని జగ్గయ్యపేట పట్టణంలోతపో వన్ పాఠశాల దగ్గర నుంచి ప్రారంభించామని తెలిపారు. దీని ముఖ్య ఉద్దేశం లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా చేయుటకు, యు టీజింగ్ తగ్గించుటకు, హ్యూజ్ ఒకచోట కూడుకున్నప్పుడు వారి అంచనాలను తెలుసుకొనుటకు ఉపయోగపడుతుందన్నారు. విఐపి సెక్యూరిటీ కి కూడా ఉపయోగపడుతుందన్నారు.

# ఉద్యోగ మేళాకు అనూహ్య స్పందన.

**4,800 మంది అభ్యర్థులు హాజరుకాగా 1,095 మందికి ఉద్యోగ అవకాశం.**

**ప్రతి నియోజకవర్గం లో జాబ్ మేళాలు నిర్వహిస్తాం.**

**జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ.**



**విజయవాడ డిసెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**నగరంలో నిర్వహించిన వికసిత్ భారత్ మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించిందని 4,800 మందికి పైగా నిరుద్యోగులు హాజరుకాగా వివిధ కంపెనీలు నిర్వహించిన మౌఖిక పరీక్షలో 1,095 మంది ఉద్యోగ అవకాశాలను పొందటం అభినందనీయమని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. వికసిత్ భారత్ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా శనివారం విజయవాడ పీబీ సిద్దార్థ పబ్లిక్ స్కూల్ నందు నిర్వహించిన మెగా జాబ్ మేళా ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ లక్ష్మీశ హాజరై నియామకపు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ సహకారంతో నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించిందన్నారు. మూడు వేల మంది నిరుద్యోగులు హాజరవుతారని అంచనా వేయడం జరిగిందన్నారు. అయితే 4800 మంది అభ్యర్థులు ఉద్యోగ అవకాశాల కొరకు వారి పేర్లను నమోదుచేసుకున్నారని వారి విద్యార్హతలు పరిగణలోకి తీసుకొని కోరుకున్న కంపెనీలకు ప్రతిపాదించగా ఆయా కంపనీలు నిర్వహించిన మౌఖిక పరీక్షలలో సుమారు 1,095 మంది ఉద్యోగ అవకాశాలను సాధించారన్నారు.%వ% ఉద్యోగం పొందిన వారికి నెలకు కనిష్టంగా 15 వేల నుండి గరిష్టంగా 40 వేల వరకు జీతంతో పాటు ఇతర భత్యాలు చెల్లించేలా నియామకపు పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. తద్వారా సంవత్సరానికి 2 లక్షల నుంచి 5 లక్షల వరకు జీతాన్ని పొందగలుగుతారన్నారు. 60 ప్రముఖ సంస్థలు ఉద్యోగాలకు మౌఖిక పరీక్షలు నిర్వహించారని ఇందులో స్మార్ట్ బ్రెయిన్స్ సంస్థలో 30, అభ్యరామ్ సొల్యూషన్స్ సంస్థ 25, విప్రో 10, సెంటిల్ ఇండియా 30, సుతేరంలాండ్ గ్లోబల్ సర్వీసెస్ 20, టెక్ మహేంద్ర 25, ఇసొంక్సపీరియెన్స్ 40, టారస్ సంస్థ 55, కనెక్ట్ బిజినెస్ సొల్యూషన్స్ 10, టెక్నో టాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ 25, మహేంద్ర ఫైనాన్స్ 40, యాక్సిస్ బ్యాంకు 10, క్యూస్ కార్పొరేషన్%ష% 20, హెటిరో లాబ్స్ 15, అపోలో ఫార్మసీ 45, మెడ్ ప్లస్ 29, మేడిన్ తెర్మాల్ లిమిటెడ్ 15, ఎల్ అండ్ టి కంస్ట్రక్షన్స్ 45, ఇసుజు 36, అపెక్స్ సొల్యూషన్స్ 17, ఇండో మిమ్ 20, పెనాసోనిక్ 27, సేహోయం సమ్మిట్ 29, ఇండస్ కాఫీ ప్రైవేట్ లిమిటెడ్ 14, మహేంద్ర మెక్వెల్ 20, వరుణ్ మోటార్స్ 10, హెచ్ డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 25, కోస్టల్%జు% ప్నిఉమాటిక్ ఏజెన్సీస్ 20, సీ ఎల్ ఆర్ ఫెసిలిటీస్ 15, జీయంఆర్ ఎయిర్ కార్గో 36, విజేత సూపర్ మార్కెట్ 20, పీవీపీ స్టాపింగ్ 20, హిప్ క్లౌడ్ 10, బ్లింకిట్ 20 ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ఆయా సంస్థల యాజమాన్యానికి మేనేజ్ మెంట్ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ అవకాశాలు పొందిన నిరుద్యోగులు కష్టపడి పనిచేసి సంస్థకు మంచిపేరు తీసుకురావడంతో పాటు భవిష్యత్తులో పది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# సంగిశెట్టి చిట్టిబాబు ను అభినందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

● భవిష్యత్ లో గిన్నిస్ రికార్డ్ సాధించి గన్నవరం నియోజకవర్గానికి పేరు తీసుకురావాలి



**గన్నవరం, డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** కంప్యూటర్ కీబోర్డ్ పై "ఏ నుంచి జడ్" వరకు ఉన్న ఆంగ్ల అక్షరాలను ఆల్ఫాబెట్ ఆర్డర్లో వెనుక నుంచి ముందుకు అత్యంత వేగంగా టైప్ చేసి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషన్లో స్థానం సాధించిన గన్నవరం గ్రామానికి చెందిన సంగిశెట్టి చిట్టిబాబు ను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ అభినందించారు. గన్నవరం క్యాంపు కార్యాలయంలో చిట్టిబాబును శాలువాతో సత్కరించారు. ఉద్యోగిగా పనిచేస్తూనే తనకు ఇష్టమైన రంగంలో కూడా రాణించి అవార్డులు సాధించడం అభినందనీయమని అన్నారు. 2012లో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ కూడా సాధించి ఇప్పుడు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషన్లో స్థానం సాధించడం ఆయన కృషి, పట్టుదలకు నిదర్శనమన్నారు. భవిష్యత్ లో కూడా ఇదే స్ఫూర్తితో రాణించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కూడా సాధించి గన్నవరం నియోజకవర్గానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సంగిశెట్టి చిట్టిబాబు వంటి వారిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# పుట్టినరోజు సందర్భంగా సంజీవని అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం



**గిద్దలూరు,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** రాచర్ల మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన మెంర్రి. సుమంత్ 17 వ పుట్టినరోజు సందర్భంగా అతని తల్లిదండ్రులు యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవ అధ్యక్షులు మెర్రి. పిచ్చయ్య మరియు తిరుపతమ్మలు గిద్దలూరు పట్టణంలోని సంజీవని అనాథ వృద్ధాశ్రమంకు వెళ్లి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. తదనంతరం వృద్ధులకు రుచకరమైన భోజనాలు వడ్డించారు. దాతలు డాక్టర్ మెర్రి పిచ్చయ్య దంపతులు మాట్లాడుతూ... తన కుమారుని పుట్టినరోజును అనాథాశ్రమంలో జరుపుకొని అన్నదానం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. తన ఆశ్రమానికి వచ్చి అన్నదానం చేసిన దాత డాక్టర్ మెర్రి.పిచ్చయ్య దంపతులకు ఆశ్రమ నిర్వాహకులు రాజశేఖర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలయ్య, ఫరూక్, పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మన్ మోహన్ సింగ్ కు ఘన నివాళి



**కృత్తివెన్ను,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** భారతమాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత 13 వ ప్రధానమంత్రిగా దేశానికి దిశ ,దశ నిర్దేశించిన గొప్ప ఆర్థికవేత్త అని కొనియాడారు.ఆయన చేసిన ఆర్థిక సంస్కరణల వల్ల భారత చరిత్రలో ముఖ్యుడిగా నిలచిపోయారని అన్నారు.మండల విద్యాశాఖాధికారి -2 ప్రసాదరావు మాట్లాడుతూ ఈయన అనేక పదవులు నిర్వహించారని అన్నారు.రాజ్యసభ సభ్యునిగా ప్లానింగ్ కమిటీ డిప్యూటీ చైర్మన్ గా భారత రిజర్వు బ్యాంకు గవర్నర్ గా అనేక పదవుల లో దేశానికి యెనలేని సేవలందించారు అని అన్నారు. ఈ కార్య క్రమంలో విజయ్ కుమార్ యేసు బాబు జి రాజ్య లక్ష్మి మురళీ కృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయున్ని సన్మానించిన గుంటూరు ఆర్జేడి



**గిద్దలూరు, డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లిలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మెంర్రి పిచ్చయ్యకు ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రధానం చేశారు. శనివారం నాడు పొదిలి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహస్తున్న పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాలను పర్యవేక్షించడానికి వచ్చిన గుంటూరు విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ లింగేశ్వర రెడ్డి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మెర్రి. పిచ్చయ్యను అభినందించి దుశ్శాలువతో సన్మానించారు. ఆర్జేడి మాట్లాడుతూ... పిచ్చయ్య అత్యాధుక బోధనా పద్ధతులను ఉపయోగిస్తూ విద్యాబోధన చేయడమే కాక పాఠశాల విద్యార్థులకు తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్, మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి జాన్ శ్యాముల్, ఒంగోలు విద్యాశాఖ అధికారి చంద్ర మౌళీశ్వర రావు , రాచర్ల మండల విద్యాశాఖ అధికారులు గిరిధర్ శర్మ, శివ కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు,ఖాన్,మీరావలిమరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని అవార్డు గ్రహీత డాక్టర్ మెర్రి. పిచ్చయ్యకు అభినందనలు తెలిపారు.

# ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో నాగరాజు మాస్టారుకు సత్కారం



**జి.కొండూరు,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** విజయవాడ కె బి ఎన్ కాలేజీ ఆవరణలో శనివారం ప్రారంభమై న 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగు పండితులు కవి డాక్టర్ పెదగమళ్ళ నాగరాజు మాస్టారు కి ఘన సత్కారం లభించింది.ఆయన "ప్రకృతి ఏమిటి దుస్థితి" అనే కవితను సభలో వినిపించారు.ఈ కవితకు మెచ్చి సినీగేయ రచయిత భువనచంద్ర నాగరాజుమాస్టారు ని అభినందించి ఘనంగా సత్కరించారు.ఈ మహాసభల ను సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్ వి రమణ ప్రారంభించారు.సభలలో ప్రకృతి సందేశం మీద యువకవులు తమ కవిత ను వినిపించారు.అయితే డాక్టర్ పెదగమళ్ళ నాగరాజు వినిపించిన కవిత (ప్రకృతి ఏమిటి దుస్థితి)కు సభలో పెద్దల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ సందర్భంగా నాగరాజు మాస్టర్ మాట్లాడుతూ తిరుపతి,విజయవాడ, హైదరాబాదు తదితర ప్రపంచ మహాసభలలో తన కవితలు వినిపించానని, భువన చంద్ర తో సన్మాన పొందటం ఆనందంగా ఉందని తెలియజేశారు.

# రెవిన్యూ రికార్డులలో తప్పులను సరి చేసుకునే అవకాశం..

● మార్కెట్ యాడ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** మచిలీపట్నం మండలం ,పెదపట్నం పంచాయితీలో కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు (మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ ) గోపు సత్యనారాయణ , క్లస్టర్ ఇంచార్జి లంకె శేషగిరి ,మండల సర్వేయర్ రాజాబాబు ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్,మీనవల్లి నాగేశ్వరరావుల అధ్యక్షతన 17వ రోజు మీ భూమి మీ హక్కు రెవిన్యూ సదస్సు నిర్వహించారు . ఈ సదస్సులో పలు రకాల రెవిన్యూ సమస్యలకు భూమి కొనుగోలు, దాన విక్రయము, భాగ పంపిణీలు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవెన్యూ రికార్డులలో పేరు నమోదు చేసుకోవచ్చని, పట్టాదారుడు మరణించిన ఎడల మృతుడికి చెందిన వారసులు రెవెన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేసుకొవచ్చని ,వారసత్వపు ఆస్తిని భాగ పరిష్కారము ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవెన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేసుకొనుట, రెవిన్యూ రికార్డులలో పట్టాదారు పేరు తప్పులు ఉన్న వాటిని సరి చేసుకొనుటకు పలు రకాల సమస్యలు పంచాయతీ కార్యాలయం సచివాలయాలలో పరిష్కరించుకోవచ్చని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేబోయిన సత్యనారాయణ ,గడిదేసి రవి ,యర్రంశెట్టి నాని ,కొక్కిలిగడ్డ యేసు ,దాసి విజయ్ కుమార్ , బసవాని ఏడుకొండలు ,రెవిన్యూ , సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రపంచంలోనే భారతదేశ చరిత్ర గర్వించదగ్గది

●పంజాబ్ రాష్ట్ర విద్యాశాఖా మంత్రి హరిజోత్ సింగ్ బైన్స్






**పాటియాలా, డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** భారతదేశం ప్రపంచస్థాయిలో గర్వించదగ్గ చరిత్ర కలిగిఉందని పంజాబ్ రాష్ట్ర విద్యాశాఖా మంత్రి ఎస్. హరిజోత్ సింగ్ బైన్స్ అన్నారు. శనివారం పాటియాలా లోని పంజాబ్ యూనివర్సిటీ లో మూడురోజుల పాటు నిర్వహించే ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ 83వ సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. పంజాబీ యూనివర్సిటీలో చరిత్ర విద్యార్థిగా, అతిపిన్న వయస్కుడి గా పంజాబీ రాష్ట్ర ప్రభుత్వంలో 34 ఏళ్ళకే విద్యాశాఖా మంత్రి నైన నేను 83 సంవత్సరాల వయసు కలిగిన ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సమావేశంలో చరిత్ర గురించి ప్రసంగించడం నా అదృష్టం గా భావిస్తున్నానని అన్నారు.ఒక పంజాబీ గా తాను ఈ సదస్సునుప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.పంజాబి యూనివర్సిటీ విద్యార్థిగా ఇదే యూనివర్సిటీలో ప్రసంగించడం నాకు గర్వంగా ఉందన్నారు . అస్తమించిన మాజీ ప్రధాని మన్ మోహన్ సింగ్ ఈ యూనివర్సిటీ విద్యార్థి అని ఆయన సాధించిన విజయాలు అమూల్యమైనవన్నారు. మేధావుల చరిత్రను రేపటి తరానికి తెలియచేయాల్సిన బాధ్యత చరిత్ర అధ్యాపకులపై ఉందన్నారు. మేధావులను ప్రజల్లో సజీవంగా ఉంచాలంటే చరిత్రను కొనసాగించాలని, అప్పుడే భవితరాకు చరిత్ర తెలుసుకునే వీలుంటుందన్నారు. తొలుత గురునానక్ విద్య ప్రాధాన్యత పై రచించిన పద్యంతో ప్రారంభించారు. సీనియర్ చరిత్రకారుడు ఆదిత్య ముఖర్జీ మాట్లాడుతూ చరిత్ర ఆర్కియాలాజీ విభాగాలలో పరిశోధన మరింత జరగవలసిన ఉందన్నారు. యువ చరిత్రకారుల కోసం చరిత్ర రంగం ఎదురుచూస్తోందని అన్నారు. ఈ రంగం మరింత అభివృద్ధి చెందాలని అభిలషించారు. చారిత్రాత్మక స్థలాలను, ప్రదేశాలను పరిరక్షించాలని, వాటిపై మరింత పరిశోధన జరగాలని కోరారు. అమెరికన్ చరిత్రకారుడు ఈటన్ మాట్లాడుతూ భారత చరిత్ర సదస్సులో ముఖ్యవక్తగా ఆనందంగా ఉందని, భారతీయ చరిత్ర అనంతసాగరం వంటిదని, విస్వవ్యాప్తమైనదని, ఉతేజభారతమైనదని ప్రశాంశించారు. సమావేశంలో అతిథులుగా జాలాలాబాద్ శాసనసభ్యుడు జగదీప్ కంభోజ్ గోల్డి, సంజీవ్ పూరి, సయ్యద్ ఆలీ నదీన్ రేజావి, నరేందర్ కౌర్ మూలాని, మహమ్మద్ ఇద్రీస్, దేశ, విదేశాల నుంచి ప్రొఫెసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు కృషి : లక్ష్మీపతిరావు





**కాకినాడ,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ, చైల్డ్ ఫండ్ సంస్థల కృషి చేయడం జరుగుతుందని సంస్థ మేనేజర్ లక్ష్మీపతిరావు అన్నారు.శనివారం సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ,చైల్డ్ ఫండ్ సంస్థల ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు క్రీడల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించే విధంగా వివిధ ఆటల వస్తువులను సంస్థ తరుపున అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి కాకినాడ అర్బన్ మండల అధికారి రవి , తెలుగు దేశం పార్టీ నాయకుడు అంబటి చిన్నా ముఖ్యఅతిథులుగా విచ్చేసి సంస్థ తరుపున క్రీడా కిట్ ను పాఠశాల ఉపాధ్యాయురాలు లలితకు,విద్యార్థినులకు అందజేసారు.ఈ క్రీడా సామాగ్రిలో క్యారమ్ బోర్డు,చెస్ బోర్డు, క్రికెట్ బాట్,వాలీ బాల్ సెట్,ఫుట్ బాల్,రింగ్,టార్గెట్,స్కిప్పింగ్ రోప్ అందచేయడం జరిగింది. వీటితో పాటు బాలికలకు హైజీన్ ప్రాక్టీస్ కోసం శానిటరీ డిస్పోసల్ మెషిన్ ను అందచేసారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకుడు అంబటి చిన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నా మాట్లాడుతూ ఇదే పాఠశాలలోనే తాను చదువుకున్నానని క్రీడలలో చాల చురుకుగా ఉండేవాడినని అన్నారు.పిల్లలో ఆటల ద్వారా చురుకుదనాన్ని ఆరోగ్యాన్ని పెంపొందించొచ్చు అని అంతే కాకుండా ఆటల ద్వారా చదువు మీద కూడా శ్రద్ధ పెంపొందించొచ్చు అని అభిప్రాయపడ్డారు. కాకినాడ అర్బన్, కాకినాడ రూరల్ ప్రాంతాలలో మొత్తం 6 పాఠశాలలకు ఈ విధమైన క్రీడా సామాగ్రి అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవితాంతం దివ్యంగా కవల పిల్లల బాధ్యత తీసుకున్న పారిశ్రామిక వేత్త పుట్టగుంట



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** గత 25 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ మానవత్వం మూర్తీభవించిన సేవాతత్పరుడిగా, దాతృత్వానికి చిరునామాగా నిలిచిన ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ పుట్టగుంట సతీష్ కుమార్ మరోసారి తన ఉదారత చాటుకున్నారు..అంగవైకల్యంతో పుట్టిన ఇద్దరు కవల పిల్లలను తిరుమల తిరుపతి దేవస్థానం మెట్ల మార్గం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లిపోయారు..సుమారు ఐదేళ్ల వయసు ఉన్న ఇరువురు చిన్నారులు సరిగా మాట్లాడలేని , నడవలేని స్థితిలో తల్లిదండ్రుల ఆలన పాలన కోసం తపిస్తున్న వీరిని తిరుపతి చైల్డ్ వెల్ఫేర్ అధికారులు సంరక్షించి, హనుమాన్ జంక్షన్ లోని ఆశాజ్యోతి దివ్యాంగుల పాఠశాలకు అప్పగించారు..శనివారం పాఠశాల సందర్శనకు వెళ్లిన పుట్టగుంట సతీష్ కుమార్ ఈ ఇరువురు చిన్నారులను చూసి వారి పరిస్థితి తెలుసుకుని చలించిపోయారు. జీవితాంతం వారిద్దరి బాధ్యత మొత్తం తాను చూసుకుంటానని, ఇద్దరినీ జాగ్రత్తగా చూసుకోవాలని పాఠశాల నిర్వాహకులు మాధవీలత, వెంకటస్వామికు భరోసా ఇచ్చారు..పుట్టగుంట ఉదారతకు పలువురు ధన్యవాదాలు తెలిపారు

# వైద్య స్ఫూర్తి (మెగా ఉచిత వైద్య శిబిరం)






**విజయవాడ,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వ స్ఫూర్తి వారి దివ్య అనుగ్రహాసీస్సులతో స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్, ఏ . పి. తృతీయ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక మధురానగర్, విజయవాడలో నెలకొనియున్న ట్రస్ట్ ఆఫీస్ వద్ద ఏర్పాటైన వైద్య శిబిరం ( మెగా మెడికల్ క్యాంపు )ఫలవంతంగా జరిగింది . సంధ్య ఐ హాస్పిటల్ , సౌజన్య హాస్పిటల్స్ , పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ , ఇండియన్ డెంటల్ అసోసియేషన్ హాస్పిటల్ వారి సౌజన్యం తో డెంటల్ , ఐ , ఈ.సి. జి, ఎఖో, బోన్ డెన్సిటీ మొదలైన ఖరీదైన టెస్టులు కూడా ఉచితంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాలనుండి 170 మంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు . స్ఫూర్తి కుటుంబం వారు చక్కని ఏర్పాట్లు , సదుపాయాలు కల్పించినట్లు వైద్య బృందం సంతృప్తిని వ్యక్తం చేశారు. సమాజ హితం కోసం చేసే ఈ కార్యక్రమాలకు శ్రీ గురుదేవుల ఆశీస్సులుంటాయని మేనేజింగ్ ట్రస్టీ, ట్రెజరర్ చొప్పరపు నారాయణ రావు లు అభిప్రాయ పడ్డారు . ఇంకా ట్రస్ట్ ఆథర్ రజనీకాంత్ , ఇతర ట్రస్టీలు , జోనల్ ఇన్చార్జిస్ , వాలంటీర్లు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు .

# హై స్కూల్ ను పరిశీలించిన పంకజ్ కుమార్




**నూజివీడు,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణంలోని జడ్పీ గర్ల్స్ హై స్కూల్ ను ఏలూరు జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు కోఆర్డినేటర్ పంకజ్ కుమార్ శనివారం పరిశీలించారు. పాఠశాలలో ఉపాధ్యాయులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి రుచి చూశారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న అత్యున్నతమైన చదువుతోపాటు పోషకాహారం ఎంతో ఆరోగ్యాన్ని కలిగిస్తుంది అన్నారు. పాఠశాలల్లో అర్ధాంతరంగా నిలిచిన భవన నిర్మాణాలపై ప్రశ్నించగా ప్రభుత్వ ఆదేశానుసారం పాఠశాలల్లో నిలిచిన భవన నిర్మాణాలపై నివేదిక తయారుచేసి అందిస్తామన్నారు. అనుమతి లభించగానే మిగిలిన నిర్మాణాలను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. డివైఈవో సెవ్య, ఎంఈఓ జమలయ్య,సిఆర్పి లు, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం నాగబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్త ముస్లింలందరికీ బి సి - ఈ వర్తించాలి

● దేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి

కరీముల్ల ను సత్కరించిన ముస్లిం సోదరులు



**నందిగామ,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** రాష్ట్రవ్యాప్తంగా ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మంత్రివర్యులు నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా తన వంతుగా కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి, సీనియర్ న్యాయవాది షేక్ కరీముల్లా ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు. శనివారం సయ్యద్ బాల సైదా, ఖాదర్,కాలం ఇస్మాయిల్,ఖాసీం సాహెబ్ తదితర మైనార్టీ సోదరులు దేశం పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి షేక్ కరీముల్లాను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సయ్యద్ లు,పఠాన్ లను తదితర అన్ని రకాలుగా ఉన్న ముస్లిం సోదరులను బీసీ ఈ లుగా పరిగణించి అందరికీ రిజర్వేషన్లు వర్తించే విధంగా కృషి చేయాలని కరీముల్ల ను వారు కోరారు.

# రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఏకత్వా విద్యార్థుల ఎంపిక




**పొన్నవరం,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో ఏకత్వ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి శనివారం తెలిపారు. వీరు జిల్లా స్థాయి పోటీలు ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. వీరు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడలోని లక్ష్య అంతర్జాతీయ పాఠశాలలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో కృష్ణాజిల్లా జట్టుకి ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఏకత్వ పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ అమరనేని మనోజ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో ఘనంగా రాష్ట్రస్థాయి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా వీరికి శిక్షణ ఇస్తూ ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్ది జాతికి అంకితం చేస్తున్న వ్యాయామ విద్య విభాగాధిపతి గోగులమూడి విజయ్ కుమార్ ని ప్రత్యేకంగా అభినందించారు.

# అప్పనవీడు హైస్కూల్ నందు సైన్స్ ప్రదర్శన



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** విద్యార్థులలో నూతన ఆలోచనను రేకెత్తించేందుకే సైన్స్ ప్రదర్శనలు దోహదపడతాయని అప్పన వీడు హై స్కూల్ ప్రధానోపాధ్యాయని తోట పుష్పవతి అన్నారు. జనవరిలో జరగబోయే దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శన SISF -25 ఏలూరు జిల్లా స్థాయి పోటీల్లో భాగంగా నేడు పాఠశాల స్థాయిలో సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు ఈ నెల 30న మండల ప్రధాన కేంద్రం పెదపాడు లో తమ ఎగ్జిబిట్స్ తో హాజరు కావలసిందిగా సబిత నరసింహమూర్తి, డివి రమణ తెలిపారు. ఈ కార్యక్రమానికి సైన్సు ఉపాధ్యాయులు మాగంటి అమరావతి, గంచెర్ లక్ష్మి, గంటా రవిచంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మదర్ సా లోని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



**మచిలీపట్నం,డిసెంబర్ 28 (వార్తాప్రభ) :** ముస్లిం మైనార్టీ హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదర్సాలో ఉంటున్న విద్యార్థులకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. గుడ్లవల్లేరు మండలం డోకి పర్రు పక్కన వున్న మారుమూల గ్రామమైనలంక దొడ్డి లో గల మదర్ సా అన్వరే ముస్తఫా హాస్టల్లో నివాసముంటున్న 25 మంది పిల్లలు పెద్దలకు కప్పుకోటనికి దుప్పట్లు మంకీ క్యాపులు లేవని ,చలికి చిన్నారులు చాలా ఇబ్బంది పడుతున్నారు వారిని ఆదుకోమని ముస్లింమైనారిటీ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారిని కోరడమైనది. సభ్యులు వెంటనే స్పందించి వారి అవసరాలను గుర్తించి 30 రగ్గులు, మంకీ కాప్స్ అందజేశారు.హెచ్ ఎస్ ఎన్ సీ ఫుడ్స్అధినేత సయ్యద్ సిరాజ్ దుప్పట్లు, సభ్యులు ఎండి మొబైల్స్ అధినేత జిలానీఅబ్దుల్ అజీజ్ మంకీకాప్స్ ను సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఖాజా బిలాల్ స్వీట్స్, హాట్స్ పంపిణీ చేశారు. మదరస లో పిల్లల యొక్క అవసరాలు, ఇబ్బందులను అడిగి తెలుసుకుని మంచినీళ్ళ మోటార్ పంప్, బరంతుకు అవసరమైన ఇసుక ను త్వరలో సమకూరుస్తామని ఫౌండేషన్ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు షైక్. నూర్జహాన్,కార్యదర్శి అజ్మతున్నిస, ట్రెజరర్ నాగూర్ హుస్సేన్ , ఉపాధ్యక్షులు ఖాజా బిలాల్, సభ్యులు బాబు భాయ్,రజియా టీచర్,ఖైరున్నిస తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆదరణ తోనే వ్యాపారం అభివృద్ధి - మాజీ మంత్రి పిన్నమనేని



గుడివాడ,డిసెంబర్ 28 (వార్తాప్రభ) : ఏ వ్యాపారం అయిన ప్రజల మన్నలను పొందితే వ్యాపారం అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక నెహ్రూచౌక్ లోని ఆలంకార్ కాంప్లెక్స్‌లో జాస్తి శ్రీహర్ష ఏర్పాటు చేసిన అమరావతి స్వీట్స్ షాపును అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జీ), జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్లు నెరుసు చింతయ్య, గోకరకొండ బలరామ్‌లతో కలసి మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 7సం॥ లుగా ఏలూరు రోడ్డులో స్వీట్స్ షాపును నిర్వహించిన శ్రీహర్ష వినియోగదారులకు రచికరమైన స్వీట్స్‌ను అందజేసి మన్నలను పొందడం జరిగిందన్నారు. ఈరోజు నెహ్రూ చౌక్‌లో అమరావతి పేరుతో ఏర్పాటు చేసిన స్వీట్స్ షాపు దినదినాభివృద్ధి చెందాలనీ పిన్నమనేని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాలడుగు ధర్మపాల్, నానారావు, జనసేన నాయకులు మజ్జి శ్రీనివాస్, సాయిన రాజేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు దండు వీరయ్య నాయకత్వంలో మచిలీపట్నం తరలివెళ్ళిన గుడివాడ నాయకులు..



గుడివాడ,డిసెంబర్ 28 (వార్తాప్రభ) : శనివారం ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దండు వీరయ్య నాయకత్వం లో కృష్ణాజిల్లా నాయకత్వం పిలుపుమేరకు, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ రాజీవ్ రంజన్ మిశ్రా.. మచిలీపట్నం జిల్లా పరిషత్ హాలులో ఏర్పాటుచేసిన కార్యక్రమమునకు కృష్ణాజిల్లా నుండి వేలాదిగా ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. జిల్లా నుండి నియోజకవర్గాల వారీగా కమీషన్ కు వినతి పత్రాలు అందజేశారు. వర్గీకరణ పై నాయకులు ఇచ్చిన, సలహాలను, సూచనలను, మాదిగ మాదిగ ఉపకరాలు ఎదుర్కొంటున్న రిజర్వేషన్ అంశాలను, సవివరంగా ఆలకించి, పరిష్కారం చేస్తానని మిశ్రా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య, కంచర్ల సుధాకర్, వెంపటి సైమన్, కె.జె విక్టర్ పాల్, మేసుపోగు సుందరయ్య, అద్దంకి మాణిక్యాలరావు, గంధం సైమన్ బాబు, కొడాలి బాలు, తాళ్లూరి ప్రశాంత్, అత్తాటి సాల్మన్ రాజు, కొ్ట్ర మరిమ దాసు, మునిపల్లి అబ్రహం, గజనీ, అద్దంకి కమల, అయినంపూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 2రోజున గుడివాడ డివిజన్ స్పోర్ట్స్ మీట్ 2024..



గుడివాడ,డిసెంబర్ 28 (వార్తాప్రభ) : అప్స డెమొక్రటిక్ అసోసియేషన్ గుడివాడ డివిజన్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2024 రెండవ రోజు శనివారం 28 ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథులు ఎన్టీఆర్ స్టేడియం జాయింట్ సెక్రెటరీ కిలారపు రంగ ప్రసాద్ ఆటల పోటీలు ప్రారంభించారు. గుడివాడ గుడ్లవల్లేరు, పామర్రు, నందివాడ, మండలాల ఎంఈఓ లు మరియు 33 ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు, 33 రకాల ఈవెంట్లు, సబ్ జూనియర్, జూనియర్స్, సీనియర్స్, మూడు రకాల విభాగాలలో.. 800మంది విద్యార్థులు విద్యార్థులు.. 20 మంది పిఈటిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అర్జా ప్రసాద్, కృష్ణాజిల్లా అధ్యక్షులు పుట్టి రామచంద్రశేఖర్, కొల్ల బత్తుల రామకృష్ణ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కమిటీ, నిమ్మగడ్డ శివశంకర్, మాజీ ఎలక్షన్ కమిషనర్ చోడవరపు విజయ్ కుమార్, విద్యా వికాస్ సాంబశివరావు, ఏఎన్ఎం రెడ్డిగారు, ఉషోదయ రఫీ, విద్యాలయ భాస్కరరావు, సజ్జా అనిల్ కుమార్, అర్జా వెంకటేశ్వరావు, కార్యదర్శి లింగమనేని జగదీష్, కోశాధికారి లంకపల్లి శ్రీనివాస్, మసి ముక్కు నరసింహారావు, సత్యనారాయణ, నేషనల్ కోకో రిఫరల్ వ్యాయామ ఉపాధ్యాయులు మడకా ప్రసాద్, ఎస్పి ఎస్ స్కూల్ ప్రియదర్శిని చిల్డ్రన్స్ కాన్వెంట్ మాజీ అధ్యక్షులు వెంపల అప్పారావు, మరియు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ -11వ వార్డులో శరవేగంగా సభ్యత నమోదు కార్యక్రమం..



గుడివాడ,డిసెంబర్ 28 (వార్తాప్రభ) : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు గుడివాడ పట్టణం టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు అధ్యక్షతన శనివారం గుడివాడ -11వ వార్డు టీడీపీ ఇంచార్జి సయ్యద్ జబీన్ ఆధ్వర్యంలో గుడివాడ పట్టణం 11వ వార్డు నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శరవేగంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జబీన్ మీడియాతో మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలోని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేయించుకోవాలని తద్వారా వచ్చే 5,00,000/-రూపాయల బీమా పాలసీ ని పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పద్మ, అస్మా, ప్రదీప్, నాగేశ్వరావు, ఖదుస్, మెబీన్, మాలిక్, అబ్బుల్లా, రసూల్, సోహెల్, బాజాని తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణ నిలుపుదల చేయాలి..
## సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రా గాబ్రియేలు



గుడివాడ,డిసెంబర్ 28 (వార్తాప్రభ) : షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ శనివారం కృష్ణా జిల్లాలో పర్యటించింది. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ సమావేశ మందిరంలో ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు సంబంధించిన అంశంపై ఆయా కులాల ప్రతినిధులు, ప్రజలు, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాల నాయకుల నుంచి ఏక సభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా వినతులు, అభిప్రాయాలు, సూచనలను జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ, జిల్లా ఎస్పీ, ఆర్. గంగాధర్ రావు, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ షాహిద్ బాబు షేక్ ఇతర అధికారులతో కలిసి స్వీకరించారు. ఈ క్రమంలో ఎస్సీ వర్గీకరణ చేయుటను పూర్తిగా వ్యతిరేకిస్తూ నిలుపుదల కోరుతూ యస్‌సి బిసి-సి, మాలల పరిరక్షణ సమైక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రా గాబ్రియేలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాబ్రియేలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయుట వలన మాల జాతి పూర్తిగా అన్ని రంగాలలో నష్టం జరుగును అంతే కాకుండా భవిష్యత్ కాలంలో మా జాతి అంతరించే పరిస్థితి కన్పిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున కమీషన్ సమర్పిస్తున్న పత్రములను పై విషయమును దృష్టిలో పెట్టుకొని పూర్తిస్థాయిలో సమగ్ర దర్యాప్తు జరిపించి మాకు న్యాయం జరిగే విధంగా చేస్తారని విన్నవించారు.

## 31నే పించన్లు పంపిణీ.. ఎంపిడిఓ విష్ణుప్రసాద్

గుడివాడ,డిసెంబర్ 28 (వార్తాప్రభ) : ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమము.. జనవరి 1 వ తేది అంగ్ల సంవత్సరము ప్రారంభము అయిన వలన ఈ నెల 31 వ తేదీన పించన్లు పంపిణీ చేయబడునని గుడివాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున సదరు విషయమును పింఛన్ దారులు అందరూ ఆయా గ్రామాలలో అందుబాటులో ఉండవలసినదిగా ఇందుమూలముగా తెలియచేయడమైనది. సదరు విషయమై సచివాలయ సిబ్బందికి మరియు పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు జారీ చేయడమైనది మరియు సిబ్బంది అందరు ఉదయం 05-30 గంటలకు పింఛన్లు పంపిణీ చేయుటకు సిద్దముగా ఉండవలెనని సిబ్బందితో సిద్దముగా ఉండవలసినదిగా ఎంపిడిఓ కోరారు.

## విద్యుత్తు అదనపు ఛార్జీలు నిరసిస్తూ ప్రదర్శన..



గుడివాడ,డిసెంబర్ 28 (వార్తాప్రభ) : విద్యుత్తు బోర్డు ఈనెల బిల్లులు పైన అదనంగా చార్జీలు భారం మోపింది.. ఈ క్రమంలో గుడివాడ -ఎన్టీఆర్ కాలనీ వార్డులోని మహిళలు పాల్గొనగా నిరసనగా విద్యుత్ బిల్లులు తగలబెట్టడం జరిగింది. అలాగే విద్యుత్ ఛార్జీలు పెరగడం రీత్యా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారంటూ వార్డులో మహిళలు ఇంటింటికి కరపత్రాలు పంచడం జయప్రదం చేశారు. కాబట్టి ప్రభుత్వం విద్యుత్ ఛార్జిలు తగ్గించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, పట్టణ కమిటీ సభ్యురాలు పి రజిని, సిపిఎం నాయకులు రేపాని కొండ, ఎల్ సురేంద్ర, ఏ విజయ్ కుమార్, ఎలవర్తి కోటేశ్వరరావు, ఏ. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం 12 నుండి 18 వార్డుల మధ్య త్రాగునీటి సరఫరాకు అవాంతరం..

గుడివాడ,డిసెంబర్ 28 (వార్తాప్రభ) : గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని 15వ వార్డు గుడ్‌మెన్‌పేట రిజర్వాయరుకు నిర్మాణ పనులు చేపట్టియున్నందున ఈనెల 30వ తేదీన అనగా సోమవారం పైన్ల ద్వారా మంచినీటి సరఫరా నిలుపుదల చేయబడునని పురపాలక సంఘం కమీషనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలియచేయడమైనది. కావున రిజర్వాయర్ పరిధిలోని ఉన్న 12 నుండి 18 వార్డులు అనగా నైజాంపేట, బాపూజీనగర్, పాముల కాలనీ, గుడ్మెన్పేట, పాత బైపాస్ రోడ్డు, మరీదువారి వీధి, కాకర్లవీధి, గీతాభవనం రోడ్డు, ప్రసాద్ షెడ్ రోడ్డు మరియు ద్రోణాదుల వారి వీధి తదితర ప్రాంతములకు మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగునని పేర్కొన్నారు. కావున సదరు ప్రాంతముల ప్రజలు సహకరించవలసినదిగా కమీషనర్ కోరారు.

## ఘనంగా కాపా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



నూజివీడు,డిసెంబర్ 28 (వార్తాప్రభ) : నూజివీడు నియోజకవర్గం సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు కాపా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను నూజివీడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ లను కట్ చేసి, టిడిపి నాయకులు, కార్యకర్తలు కాపా శ్రీనివాసరావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కాపా శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం, కార్యకర్తల సంక్షేమం కోసం, రావిచర్ల గ్రామ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని పార్టీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లిశెట్టి జగదీష్, టిడిపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, నూజివీడు మండలం టిడిపి అధ్యక్షులు ముసునూరు రాజబాబు, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, నూజివీడు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, పార్టీ నాయకులు అన్నే నాని, కోడూరు విజయ్, అరికోటి సంగీతరావు, యనమదల నాని, పాదం సత్యన్నారాయణ, ఒరుగు రఘు, నియోజకవర్గంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## దేశం ఒక మహోన్నత వ్యక్తిని కోల్పోయింది

● జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లు కృష్ణ



హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 28 (వార్తాప్రభ) : మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ సంతాప సభ శనివారం ఉదయం కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లు కృష్ణ అధ్యక్షతన జరిగింది. అన్ని పార్టీల నాయకుల సమన్మయంతో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిదిగా దుట్టా రామచంద్రరావు హాజరైనారు , సీనియర్ నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు, చింతల వెంకట శివ అప్పారావు వేగిరెడ్డి బాలాజీ ,దయాల రాజేశ్వరరావు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కోటేశ్వరరావు , ముస్తఫా మండల అధ్యక్షులు, కమునిస్టు నాయకులు అబ్దుల్ బారి జిల్లా మహిళ అధ్యక్షులు ఝాన్సీ రాణి , జిల్లా జనరల్ సెక్రటరీ నండూరి శ్రీనివాసరావు, బాపుల పాడు మండల కార్యకర్తలు అల్లా, సాంబశివరావు ,గన్నవరం నియోజకవర్గం నాలుగు మండలాలు కార్యకర్తలు ,మైనారిటి కార్యకర్తలు చాన్ బాషా , రౌతు రాంబాబు ,పార్టీ' నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాలర్పించారు.

## నేరాలను నియంత్రించేందుకే డ్రోన్లతో నిఘా-సిఐ చంద్రశేఖర్



మైలవరం,డిసెంబర్ 28 (వార్తాప్రభ) : నేరాలను నియంత్రించేందుకే డ్రోన్లతో నిఘాపెట్టామని మైలవరం సిఐ దాడి చంద్రశేఖర్ అన్నారు.స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద ఎస్ ఐ సుధాకర్ తో కలిసి డ్రోన్ పనితీరు ను పరీక్షించారు.అనంతరం సిఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో కళాశాలలు, పాఠశాలలు, రద్దీగా ఉండే ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలలో నిరంతరం నిఘా ఉంచేందుకు డ్రోన్ల నిఘా ఎంతగానో దోహదపడుతుందన్నారు.ఆధునిక పరిజ్ఞానం ఉపయోగించడం వల్ల నేరాలను త్వరితగతిన అరికట్టవచ్చున్నారు. విజయవాడ సిపి రాజశేఖర్ బాబు, మైలవరం డివిజన్ ఏసీపి వై.ప్రసాద రావు ఆధ్వర్యంలో క్లౌడ్ పెట్రోల్ పెట్రోలింగ్ ప్రక్రియను ప్రారంభించామన్నారు.డ్రోన్ విజువల్స్ ద్వారా ఆకతాయి పనులు చేసే వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని వెల్లడించారు.

## జీవితానికి అర్థం పరమార్థం ఆశాజ్యోతి

● నిర్వాహకులను అభినందించిన మాజీ మంత్రి మాగంటి బాబు



హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 28 (వార్తాప్రభ) : మానసిక, శారీరక వైకల్యం ఉన్న వారికి సేవ చేయడం దైవ సేవతో సమానం అని ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు పేర్కొన్నారు. శనివారం తన కుమార్తె రవళి పుట్టినరోజు సందర్భంగా హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి పాఠశాలలో విద్యార్థులకు దుప్పట్లు, అల్పాహారం పంపిణీ చేశారు..పాఠశాల నిర్వహణ కోసం రూ 50 వేల రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులైన విద్యార్థులకు చక్కటి వాతావరణం కల్పించి వారికి మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్న ఆశాజ్యోతి నిర్వాహకులు మరీదు మాధవీ లత , మరీదు వెంకటస్వామి లను అభినందించారు..ఇక నుంచి ఈ పాఠశాలకు తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆశాజ్యోతి లో పుట్టగుంట సతీష్ కుమార్ తో కలిసి మొక్కలు నాటారు., గో శాలను సందర్శించి అవులకు అరటి పండ్లు తినిపించారు.దివ్యాంగులకు సేవలందిస్తున్న సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇటువంటి దేవాలయాన్ని ఇప్పటివరకు తాను ఎందుకు చూడలేక పోయాను అని బాధ పడ్డారు. ఇకనుండి ఆశా జ్యోతి కి తనవంతు సహకారం అందిస్తానని మాగంటి బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాజ్యోతి డైరెక్టర్ లయన్ మరీదు మాధవీ లత , వ్యవస్థాపకులు మరీదు వెంకటస్వామి, లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు, లయన్ నందిగం స్వామి, వేగిరెడ్డి నాని, మేడేపూడి రాజా , రొంపల్లి ఆచ్యుత రావు , మల్లవల్లి సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.5లక్షల చెక్కు అందజేత



పెద్దాపురం,డిసెంబర్ 28 (వార్తాప్రభ) : కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గం పెద్దాపురం పట్టణంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకుని ప్రమాదవశాత్తు మృతి చెందిన పెద్దాపురం పట్టణం 23వ వార్డుకు చెందిన ఉల్లి దేవుడు(35) కుటుంబానికి జనసేన పార్టీ తరుపున రూ.5 లక్షల చెక్కును రాజానగరంలో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతులు మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దాపురం నియోజకవర్గ ఇంచార్జి, కౌడా చైర్మన్, కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు,23వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జి కొర్ర సతీష్ పాల్గొన్నారు.

## పోటెత్తిన భక్తులు నవగ్రహాలకు ఘనంగా ప్రత్యేక పూజలు



విస్సన్నపేట,డిసెంబర్ 28 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో శ్రీ క్రోధి నామ సంవత్సర దక్షిణాయనం హేమంత ఋతువు మార్గశిర మాసం బహుళపక్షం త్రయోదశి శనివారం కావడంతో భక్తులు శనీశ్వరునికి మరియు బోళా శంకరునికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయంలో న భూతో న భవిష్యతి అన్న చందంగా నైనానందకారంగా వీనులకు విందుగా శ్రావ్యమైన భక్తి గీతాలతో భక్తులు మయిమరిచిపోతూ పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. నవగ్రహాలకు ప్రదక్షిణలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మొక్కులు తెచ్చుకున్నారు.

## చేనేత హస్తకళల ప్రదర్శన అమ్మకాలు ప్రారంభం



కాకినాడ,డిసెంబర్ 28 (వార్తాప్రభ) : కాకినాడ జిల్లా పరిపాలనా యంత్రాంగం,నాబార్డు, సెర్ఫ్ సంయుక్తంగా కాకినాడ ప్రభుత్వ ఐటిఐ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన వివిధ స్వయం సహాయక సంఘాల మహిళల రూపొందించబడిన చేనేత వస్త్రాలు, హస్తకళ వస్తువుల ప్రదర్శనను శాసన మండల సభ్యురాలు కర్రి పద్మశ్రీ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా సందర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 26 జిల్లాల తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ఏర్పాటు చేసిన 100 స్టాల్స్ ను ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా, ఎమ్మెల్సీ పద్మశ్రీ సందర్శించి,వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఇన్చార్జి పీడీ కె శ్రీరమణి, నాబార్డ్ జీఎం వై.సోము నాయుడు, డీఆర్డీఏ ప్రాజెక్టు మేనేజర్ ఎంఎన్.జిలాని, డీపీఎంలు ఇతర డీఆర్డీఏ,వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య అభివృద్ధి తో లక్ష్యాలను సాధించవచ్చు



ఆగిరిపల్లి, డిసెంబర్ 28 (వార్తాప్రభ) : నైపుణ్య అభివృద్ధి తో లక్ష్యాలను సాధించవచ్చు ప్రధానోపాధ్యాయులు పరిపాలన, విద్యాపారమైన మరియు ఆర్థిక నిర్వాహణా పరమైన నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవడం ద్వారా సమగ్ర శిక్ష లో భాగమైన సహిత విద్య, ఆల్టర్నెటివ్ పాఠశాలలు, కె.జి.బి.వి కస్తూరిబా బాలికావిద్యాలయాలను ఉపయోగించుకొని అందరికి విద్యను అందించాలని ఏలూరు జిల్లా సమగ్ర శిక్ష అదనపు సమన్వయ అధికారి కె. పంకజ్ కుమార్ అన్నారు. మండలంలోని తోటపల్లి హీల్ పారడైజ్ ఆవరణలో జరుగుచున్న 6వ బ్యాచ్ ప్రధానోపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ఈ రోజు సందర్శించిన సందర్భముగా మాట్లాడారు. పాఠశాల విద్యార్థుల పేరెంట్స్ కమిటీలను సమన్వయ పరచి సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఏలూరు, బాపట్ల, కృష్ణా మరియు ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు సీమాట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న స్కూల్ లీడర్షిప్ శిక్షణా కార్యక్రమాన్ని అయన పరిశీలించారు. ఈ కార్యక్రమములో ఏలూరు ఏ.ఎం.ఓ. రెడ్డి రామారావు,కృష్ణా ఏ.ఎం.ఓ. అశోక్, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## కౌన్సిల్ సాక్షిగా విగ్రహ రాజకీయాలు...





నూజివీడు,డిసెంబర్ 28 (వార్తాప్రభ) : నూజివీడు మున్సిపల్ కౌన్సిల్ సాక్షిగా విగ్రహ రాజకీయాలు ప్రారంభమయ్యాయి. నూజివీడు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ అధ్యక్షతన శనివారం సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మునిసిపల్ రెండవ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గౌతు లచ్చన్న విగ్రహ ఏర్పాటుకు ఎవరు అనుమతించారని ప్రశ్నించారు. ఎలాంటి అనుమతులు లేనప్పుడు ఎలా ఉపేక్షిస్తారని, విగ్రహ ఏర్పాటుపై, నిర్వాహకులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని అధికారులను నెలదీశారు. టిడిపి ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అమలులోకి రాకమునుపే 15 ఏళ్ల క్రితం నుండి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఏర్పాటుకు అనుమతి నివ్వాలని కోరినప్పటికీ అధికారులలో స్పందన లేదని వాపోయారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ జోక్యం చేసుకొని ఎవరు ఎలాంటి విగ్రహాలు ఏర్పాటు చేసిన అందులో రాజకీయ ప్రమేయం ఉండదని స్పష్టం చేశారు. అటు ఎన్టీఆర్, ఇటు డాక్టర్ వైయస్సార్ విగ్రహాలతో పాటుగా నూజివీడు ప్రాంత విద్యాప్రదాత డాక్టర్ ఎంఆర్ అప్పారావు విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చేశారు. మరో కౌన్సిలర్ నౌడు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ నూజివీడు తో పాటు విజయవాడ నగరానికి సైతం విద్యను అందించిన ఖ్యాతి నూజివీడు రాజా డాక్టర్ ఎంఆర్ అప్పారావు కే దక్కుతుందన్నారు. అలాంటి విద్యా ప్రదాత విగ్రహం నేటి వరకు ఏర్పాటు చేయలేకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా విద్యాప్రదాత డాక్టర్ ఎంఆర్ అప్పారావు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఏకగ్రీవ తీర్మానం చేయాలని కోరారు. ట్రిపుల్ ఐటీ తో మున్సిపాలిటీ ఎం ఓ యు ఒప్పందం కుదుర్చుకోవడం వెనక అసలు కథ ఏమిటన్నారు. కౌన్సిల్ సభ్యులకు తెలియకుండా ఎలా ఒప్పందాన్ని కుదుర్చుకుంటారని అన్నారు. మున్సిపాలిటీ లో ఉన్న కౌన్సిల్ సభ్యుల రేషియో ప్రకారం టెండరింగ్, పనుల నిర్వహణ కొనసాగాలని పగడాల డిమాండ్ చేశారు. వైసీపీకి చెందిన తమ సభ్యులు 27 మంది ఉండగా, మిగిలిన ప్రతిపక్ష సభ్యులకు వారి రేషియో ప్రకారం పనులను కేటాయించాలన్నారు. తమకు నాలుగు పనులు చేసే అవకాశం ఉంటే, వారికి ఒక పనిగా నిర్వహించటం ద్వారా అన్ని వార్డులు, అందరూ కౌన్సిలర్లకు పనులు జరుగుతాయన్నారు. దీంతో సమస్యలు పరిష్కారం అయ్యి పట్టణ అభివృద్ధి త్వరితగతిన కొనసాగుతుందన్నారు. ఈ విధానం అమలు చేయనందున వివిధ రకాల పనుల నిమిత్తం పిలిచిన 10 టెండర్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసి, తీర్మానించడంతో పనులకు సంబంధించిన టెండర్లు నిలిచిపోయాయి.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188